
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 43 | ది.20-4-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## నీకు దమ్ముంటే మా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టచ్ చేసి చూడు - సీఎం రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్ జిల్లా,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేయి వేస్తే మాడి మసై పోతారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల కేసీఆర్ మాట్లాడు తూ, తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చేసిన కామెంట్‌పై స్పందించారు. ఇక్కడ కాపలా ఉన్నది తానేనని. తమ ఎమ్మెల్యేలను ముట్టు కుంటే మాడి మసైపోతారని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి నామి నేషన్ ర్యాలీ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్రం వచ్చాక పాల మూరుకు కేసీఆర్ చేసింది ఏమిటని ప్రశ్నించారు. పాలమూరుకు కాంగ్రెస్ ప్రభుత్వం వర్సిటీ ఇస్తే.. కేసీఆర్ నిర్మించారా? అని నిలదీశారు. ఏం చేశారని పాలమూరు ప్రజలు బీఆర్ ఎస్‌కు ఓటేయాలన్నారు. పార్లమెంట్‌లో నిద్రపోవడా నికి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలా అన్నారు. కారు రిపేర్‌కు వెళ్లిందని కేటీఆర్ అన్నారని.. 2009 లో కేసీఆర్‌ను కరీంనగర్ ప్రజలు తరిమికొట్టారన్నారు.

# మోదీ తెలంగాణను అవమానించారు...
# నేనే ప్రత్యక్ష సాక్షిని: మహబూబాబాద్ సభలో రేవంత్ రెడ్డి

- తెలంగాణ రాష్ట్రం వద్దే వద్దని మోదీ పార్లమెంట్ సాక్షిగా మాట్లాడింది నిజం కాదా? అని ప్రశ్న
- ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం చాలా అవసరమని వ్యాఖ్య
- ప్రధాని మోదీ, గజ్వేల్ ఫామ్ హౌస్‌లో ఉండే కేడీ కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శ
- ఒక దొంగను అసెంబ్లీ ఎన్నికల్లో ఇంటికి పంపించారు... ఈసారి రెండో దొంగను పంపించాలన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటును తప్పుబట్టిన ప్రధాని మోదీ, బీజేపీ నేతలు ఇక్కడ ఓట్లు ఎలా అడుగుతారు? అని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటును అవమానించారని.. అందుకు తానే పార్లమెంట్‌లో సాక్షిని అన్నారు. 'మిత్రులారా... నేను పార్లమెంట్‌లో ప్రత్యక్షసాక్షిని. మొన్న బడ్జెట్ సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ గారు మాట్లాడుతూ తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను తప్పుబట్టారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించారు. అంతటితో ఆగలేదు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రజాస్వామ్యాన్ని పాతరేసి పార్లమెంట్ బంద్ చేసి తెలంగాణ బిల్లును ఆమోదించారని, ఆ తెలంగాణ బిల్లు చెల్లదని, తెలంగాణ రాష్ట్రం వద్దే వద్దని మోదీ పార్లమెంట్ సాక్షిగా మాట్లాడింది నిజం కాదా... ఈరోజు సిగ్గులేని కిషన్ రెడ్డిని అడుగుతున్నాను.. బీజేపీ నాయకులను... తెలంగాణ ఏర్పాటును ప్రశ్నించిన మీరు... తెలంగాణ ఏర్పాటు చేసిన సోనియాగాంధీని, కాంగ్రెస్‌ను తప్పుబట్టిన మీరు... ఏ మొహం పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడుగుతారు?" అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం చాలా అవసరమన్నారు. లోక్ సభ ఎన్నికల్లో మనం సీపీఐ, సీపీఎం, జనసమితి మద్దతును తీసుకున్నామన్నారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట అన్నారు. ప్రధాని మోదీ, గజ్వేల్ ఫామ్ హౌస్‌లో ఉండే కేడీ కలిసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. వీరిద్దరు తోడు దొంగలని... ఇందులో ఒక దొంగను బండకేసి కొట్టి... రెండో దొంగను వదిలేస్తారా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంలో లక్ష కోట్లు దోచుకుంటే ఇక్కడి కేడీకి మద్దతు పలికింది



మోదీయే కదా అని ఆరోపించారు. కేసీఆర్ కమీషన్లకు కక్కుర్తిపడి ఆయనను జైలుకు పంపించలేదన్నారు. దేశంలో ఏ చట్టాలు వచ్చినా బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు పలికిందన్నారు. ఇక్కడ అసెంబ్లీ ఎన్నికల్లో తండ్రిని ఇంటికి పంపించారని.. కూతురు మాలోతు కవితను కూడా ఇంటికి పంపించాలని కోరారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటానన్నారు. మానుకోట గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరబోతుందన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీని ఓడించి... ఇండియా కూటమిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. జూన్ 4న రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గెలవాలన్నారు. ఈ ప్రాంతంలో ఓట్లు అడిగే బాధ్యత బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు లేదన్నారు.

# బి ఫారమ్ లు వేరువేరైన యూనిఫామ్"బాబు"దే

- పవన్ కు పెళ్ళిళ్ళే కాదు నియోజకవర్గాలు నాలుగయ్యాయి.
- బాబు పొడవమంటే వదినమ్మ తండ్రినే వెన్నుపోటు పొడిచింది
- అదే కూటమి మళ్ళీ వస్తుంది జాగ్రత్త
- ప్రజలే నా స్టార్ క్యాంపైనర్లు
- లోకల్ హీరో కావాలా,సినీ హీరో కావాలా
- మేమంతా సిద్దం బస్సుయాత్ర బహిరంగ సభలో వైకాపా అధినేత జగన్



**కాకినాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** బిజెపి,జనసేన,కాంగ్రెస్ పార్టీల బి ఫారం లు వేరువేరైనా యూనిఫారం మాత్రం చంద్రబాబుదేనని వైకాపా అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు.ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎవరైనా చంద్రబాబు చెప్పిన వారికే సీటని విమర్శించారు. మేమంతా సిద్ధం బస్సు యాత్ర 18వ రోజు శుక్రవారం కాకినాడ ఏడిబి రోడ్డులో నిర్వహించారు.ఈ సందర్భంగా జగన్ కూటమిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.బహిరంగసభలో వైకాపా శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ ప్యాకేజి స్టార్ పవన్ కళ్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబు సూచనల మేరకు పనిచేస్తారని,అయన కూర్చోమంటే కూర్చుంటా రని,నిలబడమంటే నిలబడతాడని జనసేనానిపై ధ్వజమెత్తా రు.అయనకు జ్వరం వస్తే తాను ఎన్నికల్లో నిలబడే పిఠాపురం నుండి హైదరాబాదు పారిపోవడం ఆయనకు పిఠాపురంపై ఉన్న చులకన భావాన్ని తెలియజేస్తుందన్నారు. పిఠాపురం ఎమ్మెల్యేగా లోకల్ హీరో అయిన వంగా గీత కావాలా,చీటికీమాటీకి హైదరాబాద్ పారిపోయే సినీ హీరో పవన్ కళ్యాణ్ కావాలా తేల్చుకో వాల న్నారు.పెళ్లిళ్ళే కాదు ఇప్పుడు నియోజకవర్గాలు కూడా నాలుగయ్యా యన్నారు. చంద్రబాబు తన చంకలో పిల్లిని పిఠాపురంలో వదిలా డని,ఇది గాజు గ్లాస్ పరిస్థితని పేర్కొన్నారు. పవన్ కు పెళ్ళిళ్ళ నాలుగైతే నియోజకవర్గాలు నాలుగేనని విమర్శించారు. ఈ కూటమిలో ఉన్న వదినమ్మ బాబు కాంగ్రెస్ లో చేరమంటే కాంగ్రెస్ లో,బిజెపిలో చేరమంటే చేరిందని,బాబు చెపితే తన తండ్రినే వెన్నుపోటు పొడిచింద న్నారు.బాబు ఎవరికీ సీటివ్వమంటే వారికే వదినమ్మ సీటిస్తుందన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో రంగురంగుల ప్రపంచాన్ని చూపిస్తుందని, ఎన్నికల య్యాక వాస్తవికత ప్రజలకు అర్థమవుతుందన్నారు. నా మీద వేయటానికి చంద్రబాబు వద్ద గులకరాయే మిగిలిందని విమర్శించారు. వారికి స్టార్ క్యాంపైనర్లు కావాలేమో కానీ నాకు మీరే నా స్టార్ క్యాంపైనర్లు అని పేర్కొన్నారు. 2014లో కూటమి కట్టిన ముగ్గురే మళ్ళీ కూటమి కట్టి ప్రజలను మోసగించేందుకు మళ్ళీ వస్తున్నారన్నారు.




2014 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేర్చారో ప్రశ్నించాలని సూచించారు.ఆనాడు చేసిన ఎన్నికల వాగ్దానాలు నీటి మీద రాతలేనన్నారు. ఈ సందర్భంగా జగన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి,రూరల్ అభ్యర్థి కురసాల కన్నబాబు, పెద్దాపురం అభ్యర్థి దవులూరి దొరబాబు, పిఠాపురం అభ్యర్థి వంగా గీత,జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం,ప్రతిపాడు అభ్యర్థి వరు పుల సుబ్బారావు,తుని అభ్యర్థి దాడిశెట్టి రాజా లను పరిచయం చేశారు.అదే విధంగా కాకినాడ పార్లమెంటుతో పాటు జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలలో వైకాపా అభ్యర్థు లను గెలిపించాలని కోరారు. గతంలో జరిగిన గులకరాయి దాడి నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టారు. భద్రతను నిరంతరం పర్యవేక్షించే చర్యలు చేపట్టేలా కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసి పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు.

# అధికారముందనే అహంకారంతో జగన్ దోపిడీ, విధ్వంసం

- ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించకుండా పేదల ప్రాణాలతో ఆటలు
- కూటమి ప్రభుత్వం రాగానే సర్పంచులకు విధులు...నిధులు
- సీమలో జగన్ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు
- జగన్ చెప్పే మాటలకు...చేసే పనులకు పొంతన ఉండదు.
- మాదాసి కురబలను ఎస్సీల్లో చేర్చుతాం
- సామాన్యులకు టికెట్లు ఇచ్చిన చరిత్ర టీడీపీది
- ఆలూరు ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

**ఆలూరు,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** "ఏపీ చరిత్ర, ప్రజల భవిష్యత్ మార్చే ఎన్నికలివి. నా ప్రాణ సమానమైన కార్యకర్తలు కసిగా పనిచేయాలి.దుర్మార్గుడి పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. సైకో రెడ్డి రాష్ట్రం నుంచి మీ ఓటుతో తరిమికొట్టండి. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం. సాధారణ కార్యకర్త వీరభద్ర గౌడ్ కు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన చరిత్ర తెలుగుదేశం పార్టీది. ఒక ఎంపిటీసీని ఎంపీ అభ్యర్థిగా నిలెబెట్టాం. కురబ కులస్థుడు ఎంపీగా గెలిచి ఢిల్లీకి వెళతాడని మీరు ఊహించారా? వీరిద్దరినీ గెలిపించడం ప్రజాస్వామ్యానికి మీరిచ్చే గౌరవం. వీరిద్దరినీ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. ఆలూరు ప్రజలు అదరగొడుతున్నారు. ఎన్నికలకు సై అంటూ కర్నూలు జిల్లా కదం తొక్కుతోందన్నారు.



**ముస్లింలకు న్యాయం చేసేది టీడీపీనే..** రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, యువతకు అండగా నిలబడాలని, వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలనే ఉద్దేశంతో పొత్తుకు ముందుకొచ్చాం. మేము సైతం పనిచేస్తామని జన సైనికులు , బీజేపీ కార్యకర్తలు ముందుకు రావాలి. కేంద్రంలో రాబోయేది ఎన్డీఏనే . మన రాష్ట్రాభివృద్ధికి ఎన్డీఏ సహకారం ఎంతో అవసరం. అందుకే జట్టు కట్టాం. మైనారిటీ సోదరులందరూ ముందుకొచ్చి కూటమి గెలుపుకు కృషిచేయాలి. ముస్లింలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం. అధికారంలోకి వచ్చాక ముస్లింలకు అండగా నిలబడతాం. ఆర్థికంగా ఆదుకుంటామన్నారు.

**ఇక్కడ పులి అంటాడు...ఢిల్లీలో పిల్లిలా ఉంటాడు..** ముఖ్యమంత్రిగా గెలిపిస్తే జగన్ రెడ్డి ఏం చేశాడు? ఢిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నాడు. రాష్ట్రాన్ని గాలికొదిలేశాడు. 13 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి. కేంద్రం సహకారంతో భవిష్యత్ లో అందరి జీవితాల్లో వెలుగులు తెస్తాం. ఆలూరు ఎప్పుడొచ్చిన వైకుంఠం శ్రీరాములు నాకు గుర్తు వస్తాడు. కొందరు స్వార్థంతో పక్కకు పోయినా వైకుంఠం టీడీపీతోనే ఉండిపోయాడు. శివప్రసాద్, జ్యోతిని పార్టీ ఆదరించి ఆదుకుంటుంది. కపట్రాల కుటుంబానికి అండగా నిలబడతాం. దుర్మార్గుడి నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు త్యాగాలు చేయాల్సి వచ్చింది. అందుకు కోట్ల కుటుంబం ముందుకొచ్చింది. కోట్ల సుజాతమ్మ గారికి అధికారంలోకి వచ్చాక సముచిత స్థానం ఇస్తాం. వెనుకబడిన కర్నూలు జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా. అధికార మదంతో విర్రవీగుతున్న జగన్ రెడ్డి ప్రజలు బుద్ధి చెప్పాలి. జగన్ రెడ్డికి జే గన్ రెడ్డిగా నామకరణం చేస్తున్నాను. రాష్ట్రాన్ని దోపిడీ చేసిన వ్యక్తిని ఇలా కాక మరేలా పిలుస్తాం. అన్నిరంగాలకు నాశనం చేశాడు. నిన్నటి వరకూ పరదాలు కట్టుకుని తిరిగాడు. నేడు నెత్తిన చేయిపెడుతున్నాడని విమర్శించారు

**సీమలో ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశావా జగన్..** నేను సాగునీటి ప్రాజెక్టులకు రూ. 12 వేల కోట్లు ఖర్చు చేశా. ఈ ఐదేళ్లలో రాయలసీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్టు ఇచ్చాడా. సాగు, తాగునీరు ఇచ్చాడా అని అడుగున్నా. దమ్ముంటే నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి. సీమకు ఒక్క పరిశ్రమ తెచ్చాడా. ఉద్యోగం ఇచ్చాడా, డీఎస్సీ తెచ్చాడా. వాలంటీర్ ఉద్యోగం ఇస్తే ఉపాధి కల్పించినట్టేనా. జగన్ రెడ్డి మాత్రమే పెత్తనం చేస్తూ మనమంతా బానిసలుగా ఉండాలి.

# చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలు చేసిన భువనేశ్వరి

**కుప్పం,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు -2024 , లోక్‌సభ ఎన్నికలు -2024లకు సంబంధించిన కీలక ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులు, ప్రముఖులు నామినేషన్లు వేయగా తాజాగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నామినేషన్ కుప్పం నియోజకవర్గంలో దాఖలైంది. ఆయన తరపున సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ వేశారు. కుప్పంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో)కి నామినేషన్ పత్రాలను ఆమె సమర్పించారు. నామినేషన్‌కు ముందు భువనేశ్వరి సారధ్యంలో భారీ ర్యాలీ జరిగింది. పెద్ద సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి ఆర్వో కార్యాలయానికి చేరుకున్నారు. రాక్షస పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని, ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను అంతం చేయాలని ర్యాలీలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి నారా భువనేశ్వరి అన్నారు. అందరం కలిసి ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ సారధ్యంలోని వైసీపీ ప్రభుత్వంలో



ఏ వర్గానికీ న్యాయం జరగలేదని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో పెట్టుబడులు వచ్చాయని, చాలా మంది పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని భువనేశ్వరి అన్నారు. నేడు రాష్ట్రంలోకి పెట్టుబడులు రావడంలేదని, పైగా ఉన్నవి తరలి వెళ్తున్నాయని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ కార్యకర్తలను వేధించారని అన్నారు.

**రాజమండ్రిలో పురందేశ్వరి నామినేషన్ దాఖలు..** తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజమండ్రి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. పురంధేశ్వరి నివాసం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు వీకే సింగ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, ఎన్డీయే కూటమి అభ్యర్థులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకటరాజు, బత్తుల బలరామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు పాల్గొన్నారు.

# సిబ్బందిలో ఎన్నికల కమిషన్ ఆత్మస్థైర్యాన్ని కలిగించాలి

- ఫిర్యాదులపై పూర్తి స్థాయిలో విచారణ చేసిన తరువాతే చర్యలు చేపట్టాలి
- పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియలో అధికారుల మధ్య ఉన్న సందిగ్ధత తొలగిస్తూ తగు సూచనలు జారీ చేయాలి
- పోలింగ్ సిబ్బందిని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ముందురోజు మధ్యాహ్నానికి చేరేలా పంపాలి
- ఎన్నికల నిర్వహణకు సరిపడా నిధులు విడుదల చేసి , సిబ్బంది పై ఆర్థిక భారం పడకుండా చూడాలి
- నిజాయితీగా కష్టపడి పని చేస్తున్న సిబ్బంది, అధికారులకు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపిజేఏసి అమరావతి వారికి అండ

**విజయవాడ, ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఎన్నికల నిర్వహణలో నిజాయితీగా కష్టపడి పని చేసే అధికారులు, సిబ్బందిలో ఎన్నికల కమిషన్ ఆత్మ ధైర్యాన్ని కలిగించాలని ఏపీ రెవెన్యూ అసోసియేషన్, ఏపీ జేఏసీ అమరావతి, ఏపీ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కోరింది. శుక్రవారం సచివాలయంలోని ఐదవ బ్లాక్ లో ఎన్నికల ప్రధాన అధికారిని ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్ రావు కోశాధికారి మురళీకృష్ణ నాయుడు అలాగే ఏపీ రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రమేష్ కుమార్ ఇతర రాష్ట్ర నాయకులు ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న లోక్ సభ/అసెంబ్లీ సాధారణ ఎన్నికలు -2024 నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది/అధికారుల పై ఎక్కువ సంఖ్యలో నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నందున, దాదాపు ఎక్కువ శాతం రుజువు కాకపోయి-నప్పటికీ, నిజాయితీగా కష్టపడి పనిచేసే వారిలో ఆత్మ స్థైర్యం కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది కులాన్ని బట్టి ఆ కుల నేతలకు సహాయ సహకారములు అందిస్తారనే ఆలోచనలతో కూడా పిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. తీవ్ర ఒత్తిడిలో జరుగుతున్న ప్రస్తుత ఎన్నికల్లో నిరాధారమైన ఆరోపణలు ఎక్కువగా వస్తున్నందున, ఎన్నికల నిర్వహణలో నిజాయితీగా కష్టపడి పనిచేసే అధికారులు/ సిబ్బందిలో ఎన్నికల కమిషన్ ఆత్మస్థైర్యాన్ని నింపాలని తద్వారా ఎన్నికల నిర్వహణ విజయవంతంగా జరిగేలా చూడాలని కోరారు. అలాగే విధుల్లో



ఉన్న అధికారులు/ సిబ్బంది పై రాజకీయ పార్టీలు చేస్తున్న నిరాధారమైన ఫిర్యాదులపై పూర్తి స్థాయిలో విచారణ చేసిన తరువాతే చర్యలు చేపట్టాలనీ తద్వారా నిజాయితీగా కష్టపడి పనిచేసే వారి నైతిక స్థైర్యం దెబ్బ తినకుండా ఉంటుందని ప్రధాని ఎన్నికల అధికారిని కోరారు. పోస్టల్ బ్యాలెట్ నమోదు, జారీ ప్రక్రియలో కొంతమంది అధికారుల మధ్య ఉన్న సందిగ్ధత తొలగిస్తూ తక్షణమే తగు సూచనలు జారీ చేయాలని కోరారు. ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకుని, ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి శిక్షణా తరగతుల వద్ద ఏర్పాటు చేయబడిన ఫెసిలిటెషన్ సెంటర్ వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది. కానీ, ఈ ప్రక్రియ వల్ల ఉదాహరణకు ఒక నియోజకవర్గంలో పనిచేస్తున్న మొత్తం ఎన్నికల సిబ్బందిలో 70% మందికి అదే జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో ఓటు హక్కు ఉందని, మిగిలిన దాదాపు 30% మందికిప్రక్క జిల్లాల్లో ఓటు హక్కు ఉందని, వీటన్నిటి నిర్వహణ కొరకు ఉన్నతాధికారులు చాలా ప్రయాసలకు గురి కావాల్సి ఉందని, అలాగే ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న వారి కోసం ఆయా జిల్లాల నుండి పోస్టల్ ఓటు తెప్పించుకుని, పోల్ అయిన తర్వాత తిరిగి ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు కు పంపాల్సిన అవసరం ఉందనీ, ఈ ప్రక్రియ అంతా చాలా ఇబ్బందులతో కూడి ఉన్నందున, వారి వారి ఓటు హక్కును వారి వారి స్వంత నియోజకవర్గంలో ఏర్పాటు చేసే ఫెలిసిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి మే నెలలోని మొదటి వారంలో స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటించి తద్వారా వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పించాలనీ కోరారు.


కార్నర్‌స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారిచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ
ఎల్.ఐ.సి. ఆఫీస్ బిల్డింగ్, పెట్రోల్ బంక్ ఎదురుగా, ఆటపాక - కైకలూరు
బాయ్స్ & గరల్స్ కు హాస్టల్ సౌకర్యం కలదు.
అడ్మిషన్లు జరుగుచున్నవి
100%ఉద్యోగ అవకాశాలు గల ఒకేషనల్ కోర్సులు
విద్యార్హత : 10th పాస్ లేదా ఇంటర్ ఫెయిల్ కోర్సు కాలవ్యవధి 2 సంవత్సరములు
మా విద్యార్థుల సాధించిన ఘనవిజయాలు..

| 2 MLT : | 2 MPHW : |
|---|---|
| P. Sravanthi - 881 | G. Holy Rani - 932 |
| V. Santhosh - 859 | G. Reshma - 931 |
| P. Swaroopa - 835 | B. Neelima - 921 |
| | Annapurna - 917 |
| **1 MLT :** | **1 MPHW :** |
| P. Jyostna Nagadevi - 465 | G. Neha - 449 |
| M. Anuswetha - 450 | B. Anjali Deepika - 418 |
| G. Swapna - 443 | Sk. Karishma - 413 |
| | V. Sukanya - 411 |

బి.బాలాజీ M.Sc., Bio-Chemistry, DMPHA
టి.గంగారత్నం, GNM
కె.సత్యవేణి M.Sc., Physics
ఎస్.మేరి, GNM
మేఘన B.Sc., computer
ప్రిన్సిపాల్ బి.లక్ష్మీనారాయణ M.A., B.Ed.
సెల్ : 8106191051

# జగన్ సమక్షంలో వైసీపీ లోకి నెల్లూరు నేతలు



కాకినాడ/నెల్లూరు,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్.టి.రాజపురం నైట్ స్టే పాయింట్ నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి 18వ రోజు బస్సుయాత్ర ప్రారంభమైంది. కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్.టి.రాజపురం నైట్ స్టే పాయింట్ వద్ద జనసేన, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలు చేరారు. నెల్లూరు జిల్లా జనసేన, తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కండువా వేసి వైయస్సార్సీపీలోకి ఆహ్వానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన జనసేన నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, నెల్లూరు మండల అధ్యక్షుడు కాటంరెడ్డి జగదీష్ రెడ్డి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ ఉదయగిరి మండల మాజీ ఎంపీపీ చేజెర్ల సుబ్బారెడ్డి వున్నారు. కార్యక్రమంలో నెల్లూరు ఎంపి అభ్యర్థి వి విజయసాయిరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

# భారీ ర్యాలీగా టీడీపీ అభ్యర్థి వనమాడి నామినేషన్





కాకినాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : భారీ జన సందోహం మధ్య ర్యాలీగా తెలుగు దేశం పార్టీ కాకినాడ సిటీ అసెంబ్లీ అభ్యర్థిగా వనమాడి వెంకటేశ్వర రావు (కొండ బాబు) నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం జగన్నాధపు రంలోని తన స్వగృహం నుండి భారీ ర్యాలీతో వేలాది జన సందోహంతో నగరపాలక సంస్థ కార్యాలయంనకు చేరుకుని అక్కడ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కాకినాడ పార్లమెంట్ జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉద య్ శ్రీనివాస్, బీజేపీ నాయకులు గట్టి సత్యనారాయణ, పైడా కృష్ణమోహన్, జనసేన నాయకులు చిక్కాల దొరబాబు, సంగిశెట్టి అశోక్ టీడీపీ నాయ కులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడు తూ తమ టీడీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ స్మార్ట్ సిటీగా అభివృద్ధి పథంలో పయనిస్తే ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో గంజాయి, అక్రమాలు, భూ కబ్జాలకు అడ్డాగా కాకినాడ నగరం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నగర ప్రజలకు కొండబాబు విజ్ఞప్తి చేశారు.

# పగలు వద్దు రాత్రి ఒకే



కృత్తివెన్ను,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : కృత్తివెన్ను మండల పరిధిలో నీ సీతనపల్లి వద్ద ఉన్న మెగా రక్షిత మంచినీటి పథకం చెరువు నుండి చేపల చెరువులకు నీరు మళ్లిస్తున్న పరిస్థితులు మండలం నెలకొన్నాయి. ఇది చాలా ఘోరమైన చర్య అని ఒకపక్క నీటిని లోనికి తోడుతునే అవుటర్ పైపు నుంచి పంట బోదిలోకి వాటర్ ని రాత్రిపూట దొంగ చాటుగా వదలడం జరుగుతుంది.అని ఈ పని చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకుండ అధికారులు స్పందిచి వారి పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి ఎందుకంటే కృత్తివెన్ను మండలం పరిస్థితి అందరికి తెలిసిందే నీటికి ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నా అలాంటి పరిస్థితుల నుండి ఎంతో పగడ్బందీగా నీటిని మంచినీటి చెరువులకు మాత్రమే వినియోగించాలి అని చెప్పినప్పటికీ మంచినీటి చెరువులో నీరే చేపల చెరువులకు వదలడం అంటే విశేషం దీని పై ఉన్నత అధికారులు స్పందించి మంచి నిరుని చేరువులకు నింపే ల చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# రుయా ఆసుపత్రి చిన్నపిల్లల విభాగం నందు అరుదైన శాస్త్ర చికిత్స



తిరుపతి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : రుయా ఆస్పత్రి చిన్నపిల్లల శాస్త్ర చికిత్స విభాగము నందు శుక్రవారం అరుదైన శాస్త్ర చికిత్స పుట్టిన బిడ్డకు చేయడం జరిగిందని చిన్నపిల్లల శాస్త్ర చికిత్స విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజ్ కిరణ్ తెలిపారు. ఈ అరుదైన ఆపరేషన్ను చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ ఆధ్వర్యంలో సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సుధాకర్ , పర్యవేక్షణలో చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల శాస్త్ర చికిత్స విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజ్ కిరణ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా, గల్లిపాలెం గ్రామం నుంచి నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ, చిన్న బిడ్డకు అత్యవసర శాస్త్ర చికిత్స చేయవలసిన నిమిత్తం, రుయా ఆసుపత్రి చిన్నపిల్లల విభాగ లో చేర్పించారని ఆ పుట్టిన బిడ్డకు మలం ద్వారం పూర్తిగా మూసుకోవడం తో వెంటనే శాస్త్ర చికిత్స అందించినట్లు ఆయన తెలిపారు. ఈ అరుదైన చికిత్సను అందించి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు.ఈ అరుదైన చికిత్స పూర్తిగా ఉచితంగా చేసి ఆరోగ్యశ్రీ వైద్యం అందించడం జరిగినదని అయినా తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జగదీష్ నర్సింగ్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న పోరాటం ఎందరికో ఆదర్శనీయం

- టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో గౌతు లచ్చన్న వర్ధంతి కార్యక్రమం
- గౌతు లచ్చన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు



మంగళగిరి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : సర్దార్ గౌతు లచ్చన్న పోరాటం ఎందరికో ఆదర్శనీయం అని టీడీపీ నాయకులు అన్నారు. గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా శుక్రవారం మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్సెస్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళగిరి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు రేఖా సుధాకర్ గౌడ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక వేత్తగా ఆయన నాయకత్వం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు. కార్మికులు, కర్షకులు, చేతి వృత్తుల వారి కోసం 1930వ సంవత్సరంలో ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకు సుమారు 1000 కిలోమీటర్లు గౌతు లచ్చన్న పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల అధ్యక్షులు తోట పార్థసారథి, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మండల ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్రావు, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, రాష్ట్ర నాయిబ్రహ్మణ సాధికార సమితి సభ్యులు మున్నంగి శివశేషగిరిరావు, గుంటూరు పార్లమెంటరీ సాధికార సమితి కన్వీనర్ పందేటి తిరుపతయ్య, గుంటూరు పార్లమెంటరీ పద్మశాలి సాధికార సమితి కన్వీనర్ బట్టు చిదానంద శాస్త్రి, సమితి సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ, పార్లమెంట్ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి వాకా మంగారావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కఠారి అప్పారావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తాతా కోటయ్య, వార్డు అధ్యక్షులు జొన్నాదుల వెంకట రామాంజనేయులు, పార్టీ ముఖ్య నాయకులు విన్నకోట శ్రీనివాసరావు, తాడిబోయిన మహేష్ యాదవ్, షేక్ హుస్సేన్ కొత్తపేట, మాజీ సర్పంచ్ పలగాని తాతారావు, పేరం శ్రీనివాసరావు, జింక కోటేశ్వరావు, చింత జగన్మోహన్ రావు, పలగాని నాగబాబు, కల్వకొల్లు రాఘవరావు, పలగాని గంగాధర్ రావు, ఒడిశా నరేష్, నక్కా బాల కోటేశ్వరరావు, కర్నాటి సత్యనారాయణ, జుట్టు ఏడుకొండలు, గోరా బాలాజీ, తాటి వెంకట్రావు, బూదాటి శ్రీనివాసరావు, పందిరి నారాయణ, తాడిబోయిన వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# గౌతు లచ్చన్న జయంతినాటికి విగ్రహ ఏర్పాటు పూర్తి చేస్తాం



- గౌతు లచ్చన్న ఆశయ సాధన కమిటీ

పెడన,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : సర్దార్ గౌతు లచ్చన్న 18 వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సెంటర్ లోని మహాత్మ గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యములో శుక్రవారం ఆయన చిత్ర పటమునకు పూల మాల వేసి ఘనముగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా అఖిల పక్ష నాయకులు గౌతు లచ్చన్న విగ్రహ ఏర్పాటు కు తమ పూర్తి సహాయ సహకారములు ఉంటాయని పునరుద్ఘాటించారు. గౌతు లచ్చన్న జీవిత విశేషములు పాట శాల కళాశాల సిలబస్ లో పొందుపరచాలని కోరారు. గౌతు లచ్చన్న కు పెడన తో ఉన్న అనుబంధమును వివరించడం తో పాటుగా గౌతు లచ్చన్న జీవిత విశేషములను సమగ్రంగా వివరించారు.గౌతు లచ్చన్న జీవిత విశేషములను జ్ఞప్తికి తెచ్చుకున్నారు.గౌతు లచ్చన్న బాటలో నడవడమే ఆయనకి మనం సమర్పించే ఘన నివాళిగా ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమములో... గౌతు లచ్చన్న ఆశయ సాధన కమిటీ సభ్యులు బెజవాడ నాగరాజు వీరంకి నరసింహరావు అఖిల పక్ష నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చోడవరపు అప్పారావు సి.పి.ఐ నాయకులు కట్టా హేమ సుందరరావు వైఎస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షులు భండారు మల్లిఖార్జున రావు బీజేపీ నుంచి కట్టా జ్యోతిశ్వరరావు మామిడి లక్ష్మి నారాయణగుప్తా జనసేన నాయకుడు ప్రత్తిపాటిజయ కృష్ణా టిడిపిపట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య మాడెం అశోక్ పరసా బుజ్జి గౌడ సంఘం నాయకులు పడమట బలరామ్ జంపాన శ్రీను మరీదు వీరబాబు జన్ను శ్రీనివాసరావు చిల్లిముంత చిరంజీవి జోగి శ్రీను చిట్టిబొమ్మ సీతా రామయ్య జంపాన అఖిల్ బీసీ నాయకులు కాలేపు సూరిబాబు కాగిత శంకర సాంబశివ రావు కాగిత వాసు బెల్లంకొండ లక్ష్మణ్ గూడవల్లి కృష్ణార్జున వీరంకి శ్రీనివాస రావు చెన్నూరీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్ సిబ్బందికి బంపర్ ఆఫర్...

- భోజనం పెట్టం.. ● మీ డబ్బులతో మీరే తినాలి, ● ఎన్నికల బడ్జెట్ గురించి అడగవద్దు.. ● ఆర్ ఐ అక్రమ వసూళ్లు,? ● చెరువుల్లో మట్టి తవ్వాలన్నా ఈయనకు డబ్బు కట్టాల్సిందే..? ● దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.

గన్నవరం, ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : గన్నవరం నియోజకవర్గ ఎన్నికల కార్యాలయానికి ఎలక్షన్ పనుల నిమిత్తం వస్తున్న సిబ్బందికి అధికారులు బంపర్ ఆఫర్ ఇచ్చారు. బాపులపాడు, విజయవాడ రూరల్ మండలం,ఉంగుటూరు మండలం,గన్నవరం మండలాలు ఎన్నికల కార్యాలయం పరిధిలో ఉన్నాయి. ఎన్నికల పనుల నిమిత్తం రోజు 50 నుంచి 70 మంది గన్నవరం( రెవెన్యూ) కార్యాలయానికి వస్తున్నారు. వీరందరికీ ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం వసతి కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. చల్లటి మంచినీటిని కూడా అందుబాటులో ఉంచాలి. అందుకోసం ఎన్నికల సంఘం నుంచి లక్షల రూపాయలు బడ్జెట్ కేటాయింపు జరిగింది. గన్నవరం తాహసిల్దార్ ఈ బడ్జెట్ను ఖర్చు పెడుతూ ఉంటారు. అయితే ఎన్నికల పనులు ప్రారంభమై నెల రోజులు గడుస్తోంది. ఇంకో నెల రోజులు ఉంటాయి. కార్యాలయానికి వచ్చి సిబ్బందికి కనీసం భోజనం పెట్టడం లేదు. టిఫిన్ల సంగతి సరేసరి. ఇక్కడకు వస్తున్న సిబ్బంది అధికారులు వారి సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని అవసరాలు తీర్చుకుంటున్నారు. డబ్బులు ఖర్చు పెట్టకుంటే ఆకలితో మాడాల్సిందే. అదేమని గట్టిగా అధికారిని అడగలేని పరిస్థితి. అయితే ఎన్నికల ఖర్చు పేరుతో కార్యాలయంలోని ఆర్ఐ ఒకరు మండలమంతా డబ్బులు వసూలు చేసే పని చేపట్టాడని విమర్శలు ఉన్నాయి. కంపెనీల నుంచి రాజకీయ నాయకుల నుంచి డబ్బు బాగా వసూలు చేసే పనిని ఆయన చేపట్టి నట్లు తెలుస్తోంది. సూరంపల్లి లోని ఓ కంపెనీ యజమాని దగ్గరకు వెళ్లి లక్షల రూపాయలు డిమాండ్ చేయడం, దానిపై వారు గొడవ చేయడం తెలిసింది. అయితే ఆర్ ఐ మాత్రం ఎన్నికల ఖర్చు కోసం అధికారి వసూలు చేయమన్నాడని చెప్పడం గమనార్హం. వీరపనేని గూడెం ములకలమ్మ చెరువులో , తెంపల్లి పోలవరం కట్టమీద, ముస్తాబాద్ చెరువులో నల్ల మట్టి తవ్వకాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. ఈ మట్టిని ఇటుక రాళ్ల బట్టీలకు తరలిచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. ఈతవకాలకు ఆర్ ఐ అనుమతులు( మౌఖిక) ఇచ్చినట్టుగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. అదేమంటే ఎన్నికల ఖర్చు అని సాకులు చెబుతున్నారు. ఫుల్లుగా డబ్బు వసూలు చేస్తున్నా..ఎన్నికల పనుల కోసం వచ్చే సిబ్బందికి ద్వితీయ స్థాయి అధికారులకు కనీసం టిఫిను, భోజనం కూడా పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్నికల బడ్జెట్ ఎవరి జేబుల్లోకి వెళుతుందని విమర్శలు ఉన్నాయి.ఈ విషయమై నియోజకవర్గస్థాయి ఎన్నికల అధికారి రంగంలోకి దిగి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఆర్ ఐ అవినీతి దందాకు అడ్డుకట్ట వేయాలని రెవెన్యూ కార్యాలయంలోని సిబ్బంది కొందరు చెప్పడం గమనార్హం.

# స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు

- నామినేషన్ దాఖలు చేసిన వేములపల్లి పృథ్వి, వేల్పూరి కనక దుర్గా దేవి





మైలవరం,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఇద్దరు స్వతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు వేశారు.ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం రుద్రవరం గ్రామానికి చెందిన వేములపల్లి పృథ్వి మరో ఇండిపెండెంట్ అభ్యర్థి ఇబ్రహీంపట్నం ఏ-కాలనీ కి చెందిన వేల్పూరి కనక దుర్గా దేవి లు మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం-82 నకు సంబందించి రిటర్నింగ్ అధికారి, మైలవరం అసెంబ్లీ నియోజక వర్గ కార్యాలయము-82 నందు రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టరు డా. పి.సంపత్ కుమార్ కి శుక్రవారం తమ నామినేషన్ లు దాఖలు చేశారు. వారు తమను బలపరిచిన సభ్యులతో కలిసి ఒక సెట్ నామినేషన్ పత్రాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారి సంపత్ కుమార్ కు సమర్పిం చారు.

# కార్యకర్తలే స్టార్ క్యాంపెనర్లు

- ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్



విస్సన్నపేట,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరువూరు నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా గ్రామ గ్రామాన ప్రచారం దినదినాభివృద్ధి చెందుతున్న చంద్రవంక వలె ముందుకు వెళుతుందని గురువారం ఆర్డీవో కార్యాలయంలో అసెంబ్లీ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారన్నారు. ప్రతి కార్యకర్త స్టార్ క్యాంపైనర్ గా అవ్వ తాతలు వికలాంగులు వితంతువులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడుతులు కిడ్నీ వ్యాధిగ్రస్తులు దీర్ఘకాలికంగా మంచంపై ఉండే వైద్యం పొందేవారు తదితరులను వడగాల్పులను సైతం లెక్కచేయకుండా స్వామి దాస్ అన్నయ్య కలిసి ప్రచారం చేస్తున్నారన్నారు. 30 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఆయన విసన్నపేట ఏ కొండూరు గంపలగూడెం తిరువూరు మండలాలలో ప్రతి గడప కులమత రాజకీయాలకతీతంగా ఆయన పలు పర్యాయాలు కలిసి ఉండటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. మీడియాను దూరంగా ఉంచుతున్న నాయకులు ఉన్న ఈ రోజులలో మీడియా రంగంలో పని చేసే వారిని సైతం పేరు పెట్టి పిలువ కలిగిన సుదీర్ఘకాల పరిచయం ఆయనకు ఉండటం ఏ సబ్జెక్టు పైన అయినా అనర్గళంగా మాట్లాడగలిగిన వ్యక్తి కావడం ఆయన చదివిన ఎంఏ బీఈడీ ఎం ఫిల్, అక్టోబర్ 4 ,1963 సంవత్సరంలో గంపలగూడెం మండలంలో అనుమూలలంక గ్రామంలో జన్మించిన ఆయన స్థానిక నియోజకవర్గం నకు చెందిన వ్యక్తి కావడం ఆయన సహ ధర్మచారిని నల్లగట్ల సుధారాణి ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ గా సేవలందించి ఉండటంతో సభలు సమావేశాలు నిర్వహించటం తోపాటు ఏ ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేస్తే ఆ ప్రాంత సమస్యలను పరిష్కరించేందుకు ఏమి చేయాలనే పరిష్కారం మార్గాలు యుద్ధ ప్రాతిపదికన చేయించ కలగటం వెన్నతో పెట్టిన విద్యే అని చెప్పాలి . వినమ్రతకు దర్పణంగా ఉన్న ఆయన వైరి వర్గాలు దూషించిన వారు గుర్తింపు కోసం పడుతున్న పాట్లు అన్ని చెప్పటం మీడియా సోదరులు సమాధానం అడిగినా ప్రతి ఒక్కరి స్టేట్మెంట్లను పట్టించుకోవాల్సిన అవసరం లేదని చెప్పటం ఆయనలోని లీడర్షిప్ క్వాలిటీలను తెలియజేస్తున్నాయన్నారు. సూర్యోదయానికి ముందే ఓటర్ దేవుళ్ళ గృహాలకు వెళ్లి మరల జగనన్న ప్రభుత్వం వస్తే మహోన్నత జన రంజక పాలన వస్తుందని తెలియజేస్తూ మాట ఇస్తే మడిమ తిప్పని మరపురాని వ్యక్తి వైయస్ జగన్మోహన రెడ్డి అని గత ఐదు సంవత్సరాలుగా ప్రతి ఇంటిలో అమ్మబడి ఆసరా విద్యా దీవెన వసతి దీవెన చేయూత డ్వాక్రా రుణమాఫీ వైఎస్ఆర్ ఆరోగ్య సురక్ష ద్వారా అందించిన మెడికల్ పరీక్షలు ఉచిత మందులు సరఫరా జగనన్న కాలనీ ఇళ్ల పట్టాల పంపిణీ ప్రతి పథకం కూడా ఏ రాజకీయ పార్టీకి చెందిన కుటుంబాలైనా ప్రభుత్వ పరంగా అందిన వైనాన్ని మరొక్కసారి గుర్తు చేస్తూ ఐదేళ్లు సేవ చేసుకునేందుకు అసెంబ్లీ కి తనని పంపాలని నల్లగట్ల స్వామి దాస్ ప్రతి గృహానికి వెళ్లి ఓటర్లను కన్విన్సింగ్ గా అడిగే విధానం ఒక కుటుంబ పెద్దను ఒక కొడుకు అడుగుతున్నట్లు ఉన్నదని ఆమె చెప్పారు. ఎవరు ఎన్ని ఎత్తులు వేసిన గజ కర్ణ గోకర్ణ టక్కు టమార విద్యలు ప్రదర్శించిన తిరువూరు హ్యాట్రిక్ శాసనసభ్యునిగా నల్లగట్ల స్వామి దాస్ గెలుపు నల్లేరుపై నడకే అని చెప్పారు. విజయవాడ హ్యాట్రిక్ పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని నాని నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన రెడ్డి ల ఘనవిజయం తధ్యమన్నారు. విస్సన్నపేట మండల పరిధిలో సీనియర్ వైసీపీ నాయకులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి గ్రామ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వార్డు మెంబర్లు సహకార సంఘాల డైరెక్టర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖ్యంగా కార్యకర్తలు వారందరిని మించిన లబ్ధిదారులు అందరి ఆశీస్సులతో విజయం మనదేనన్నారు.

# వైసీపీలో చేరిన మాజీ మేయర్ సరోజ



కాకినాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : కాకినాడ కార్పొరేషన్ తొలి మేయర్ గా పనిచేసిన పోలసపల్లి సరోజ, ఆమె భర్త చెరియన్ శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు.రాజానగరం నియోజకవర్గం ఎస్.టి.రాజపురం నైట్ స్టే పాయింట్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కీలక నేతలకు పార్టీ కండువా వేసి సీఎం వైఎస్.జగన్ సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ నుంచి వైఎస్సార్సీపీలో మాజీ మేయర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి పోలసపల్లి సరోజ, పోలసపల్లి చెరియన్లు చేరారు.కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ ఎంపీ అభ్యర్థి సీహెచ్ సునీల్, కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యే అభర్ధులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కురసాల కన్నబాబు,రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కొల్లూరి చిన్నాకు సేవా భూషణ్ అవార్డు



పెడన,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు అఖిలభారత ఆర్యవైశ్యులు పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా.కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు డా. సురభి వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాలు జాతీయ అవార్డులు ఇవ్వనున్నారు. దీనిలో భాగంగా సేవా రంగంలో గత నాలుగు దశాబ్దాల నుండి పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎనలేని సేవలు అందించిన డా. కొల్లూరి చిన్నాను సేవా భూషణ్ జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డా. సురభి శ్రీధర్. ఈ అవార్డును ఈ నెల 22న గోదావరిఖని లక్ష్మీ ప్రసన్న ఏసీ ఫంక్షన్ హాల్ నందు వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహిస్తున్న ఉగాది పురస్కారాలు జాతీయ అవార్డులు కార్యక్రమంలో డా. కొల్లూరి సేవా భూషణ్ జాతీయ అవార్డును అందుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి సేవా రంగంలో ఆర్యవైశ్య సామాజిక వర్గం నుండి ఎంపికైన ఒకే ఒక్కడు డా. కొల్లూరి కావడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా డా. కొల్లూరి చిన్నాను పెడన మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యోజన సంఘం, వాసవి సేవాదళ్, వాసవి క్లబ్, శ్రీ వాసవి మహిళా మండలి,అమరజీవి పొట్టి శ్రీరాములు స్పోర్ట్స్ క్లబ్ తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో పాటు పలువురు పుర ప్రముఖులు డా. కొల్లూరి చిన్నాకు అభినందనలు తెలియజేశారు.

# బోడే గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



కంకిపాడు,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : ఓటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోడె ప్రసాద్ గెలుపుకి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కంకిపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు చలవాది రాజా పిలుపునిచ్చారు. శుక్రవారం పెనమలూరు నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బోడె ప్రసాద్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండల కేంద్రమైన కంకిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి తెలుగుదేశం, జనసేన ,బిజెపి కూటమి నాయకులు కార్యకర్తల బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివరామకృష్ణ, గోగినేని రమణ, రామారావు, దొప్పలపూడి నాగేశ్వరరావు, బాజీ, బత్తుల కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలల న్యాయ చట్టం పరిధిలో పనిచేస్తాం

- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు



విజయవాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) : రాష్ట్రంలో బాలల న్యాయ చట్టం పరిధిలో మాత్రమే రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ పనిచేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు జంగం రాజేంద్ర ప్రసాద్, గోండు సీతారాం, బత్తుల పద్మావతి, త్రివర్ణ ఆదిలక్ష్మి తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద బహిరంగ సభ లో కొంత మంది దుండగులు రాళ్ళతో దాడిచేసి గాయపర్చిన సంఘటన నేపథ్యంలో కొంతమంది వ్యక్తులు బాలల హక్కుల కమిషన్ మీద అవగాహన లేకుండా అపనిందలు వేస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం రూపొందించిన చట్టాలు ప్రకారం వ్యవస్థ తమ పని తాము చేసుకు పోతారని, ఎవరూ కూడా అతీతులు కారని తెలిపారు. ఎక్కడ కూడా పోలీసు, ఇతర అధికారులు బాలల హక్కులు ఉల్లంఘన చేసినట్టు కమిషన్ కు ఫిర్యాదులు రాలేదని తెలిపారు. కమిషన్ కు వచ్చిన సమస్యలను, ఫిర్యాదులపై విచారణ చేపట్టి వాటిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కు సిఫార్సు లు చేస్తుందని తెలిపారు. నిందితులు ఇద్దరు కూడా మెజర్లు అని తెలిపారు. ఎక్కడైనా ఎప్పుడైనా బాలల హక్కుల కు ఉల్లంఘన జరిగినట్లు భావిస్తే తమకు పూర్తి స్థాయిలో అధారాలుతో ఫిర్యాదు చేస్తే తప్పకుండా కమిషన్ స్పందించి విచారణ చేపడుతుందని తెలిపారు. అంతే కాని ప్రసార మాధ్యమాల్లో బాలల హక్కుల గురుంచి నిరాదరణ ఆరోపణలు చేయడం తగదని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా బాలలకు రక్షణ సంరక్షణ చర్యలు కమిషన్ తీసుకుంటున్నామని, అన్నీ విధాలుగా వారి హక్కులుకు భంగం కలగకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు ఎక్కడైనా ఎవ్వరైనా బాలల హక్కులు కు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వాటిని సుమోటోగా తీసుకొని బాలల హక్కుల కమిషన్ ద్వారా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





బీహార్ రాజధాని పాట్నాలో ప్రఖ్యాతి గాంచిన ఆర్యభట్ట నాలెడ్జ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే శరద్ యాదవ్ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి రవీందర్ యాదవ్ తో సమావేశమైన చిత్రం. ఇందులో అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగ జాతీయ కార్యదర్శి మరియు ప్రముఖ అడ్వకేట్ ఐలబోయిన రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్న చిత్రాలు– **వార్తా ప్రభ, హైదరాబాద్**

## యువ మోర్చా నూతన కమిటీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ):** హైదర్ నగర్ డివిజన్ 123 లో యువమోర్చా అధ్యక్షుడు కృష్ణ సంగని సమక్షంలో నూతన యువమోర్చా కమిటిని ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఆకాశ్,ప్రధాన కార్యదర్శులు గా సాయి తేజ మరియు ప్రసాద్,కార్యదర్శులుగా శామ్యూల్ మరియు సందీప్ సింగ్ లను నియమించటం జరిగింది. ఈ కారిక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్ గౌడ్ ,ఓబీసీ అధ్యక్షులు శేషయ్య,కోశాధికారి బాలాజీ,ఉపదక్షులు మల్లేష్, కొడాలి ప్రసాద్,అభి తదితరులు పాల్గొన్నారు..

## కార్పొరేట్ సంస్థలకు కుమ్ము కాస్తున్న నరేంద్ర మోడీని సాగనంపాలి.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ):** మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,చేవెళ్ల అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్ రెడ్డి మరియు స్థానిక నాయకులు ఇలియస్ షరీఫ్,వీరేందర్ గౌడ్,మన్నెపల్లి సాంబశివరావు ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పవలసిన సమయం వచ్చిందని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,మహిళలు,ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

## ఎం.బి. మండి అండ్ రెస్టారెంట్ శుభారంభం

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం బి మండి మరియు



రెస్టారెంట్ ను చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురు చరణ్ దూబే,నాగరాజు,రామరాజు, నరేందర్ బల్లా మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుతోనే దేశంలో మార్పులు!!

■ అభివృద్ధికి మొదటి మెట్టు ఓటు హక్కు ■ ఓటు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి ■ సి. హెచ్. శ్రీకాంత్, రామగుండం మున్సిపల్ కమిషనర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** ఓటుతోనే దేశంలో మార్పులు చేర్పులు జరుగుతాయని మెడికల్ విద్యార్థులకు, కంపెనీ ఉద్యోగులకు హితబోధ చేశారు రామగుండం మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. శ్రీకాంత్. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖనిలోని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( సిమ్స్ ) కళాశాలలో, రామగుండం ఎరువుల కర్మాగారంలో స్వీప్ (క్రమబద్ధమైన



ఓటర్ల 'విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ...... అభివృద్ధికి మొదటి మెట్టు ఓటు హక్కు అని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, నిజాయితీగా ఓటు వేయాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, మెడికల్ విద్యార్థులు, చెరువుల కర్మాగారం ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో మల్కాజ్ గిరిలో తన విజయం తథ్యం

మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి...

ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను, చెరువుల కబ్జాలను బట్టబయలు చేస్తాం...

సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి ఏప్రిల్ 19(వార్తాప్రభ):** మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలో తన గెలుపు తథ్యమని మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని కె.పి.హెచ్.బి. కాలనీలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్ఐ జి ఫ్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది అన్నారు. భవిష్యత్తులో ఇందిరమ్మ కమిటీల ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. తనను నాన్ లోకల్ అంటున్నారని అసలు సిసలైన లోకల్ అభ్యర్థిని తానేనని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## పోచమ్మ గుడి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన - మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,





**జవహర్ నగర్, ఏప్రిల్, 19:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ పోచమ్మ గుడి పునః నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపన కార్యక్రమానికి మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ముఖ్య అతిథులుగా విచ్చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మేంబర్స్ స్థానిక కార్పొరేటర్ గౌరవ అధ్యక్షులు మునిగాల సతీష్ కుమార్, కార్పొరేటర్లు నవీన్, కుతాడి సాయి, మరియు రంగుల శంకర్, కమిటీ అధ్యక్షులు సాంబయ్య గౌడ్,సెక్రటరీ ప్రతాప్ చారి, ట్రెజరర్ లక్ష్మణ్,వైస్ ప్రెసిడెంట్ సుశీల, శ్రీనివాస్ కూతాడి లింగమ్మ శ్రీనివాస్, ఊర్మిళ రాజు, సత్యనారాయణ, సాయి, రాధాకృష్ణ, శ్రీకాంత్,శివప్రసాద్,రాము, రమేష్ గౌడ్, శేఖర్, లక్ష్మీనారాయణ,బొజ్జ,మరియు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు.

**కూకట్ పల్లి, ఏప్రిల్ 19(వార్తాప్రభ):** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి లోని వారి కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మునగపాటి సుదర్శన్. సుదర్శన్ మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు.

## వసంతకు పెరుగుతున్న మద్దతు

టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):–** మైలవరం నియోజకవర్గ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్ కు మద్దతుగా టిడిపిలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఇబ్రహీంపట్నం లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రింగ్ సెంటర్ లో మంత్రి జోగి రమేష్ ఇంటి పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న జోగి బంధువులు తో పాటు 45 మంది స్వచ్ఛందంగా వైసిపీ ని వీడి తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ వారికి పార్టీ కండవాలు కప్పి స్వాగతించారు. స్వామి, శ్రీను, పామర్తి వెంకటేశ్వరరావు, దుర్గా ప్రసాదు, దుర్గారావు, కిషోర్, వేములకోండ కోటేశ్వరరావు, రమేష్, క్రిష్ణ ,పుట్టం ప్రభాకరరావు టిడిపిలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణా శిబిరములు

సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తుల ఆహ్వానము

జిల్లా యువజన క్రీడల అధికారి ఎం. పరంధామరెడ్డి



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 19 ( వార్తా ప్రభ ప్రతినిధి )** కొత్తగూడెం:రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఎటీఎస్) సహకారంతో జిల్లా యువజన క్రీడల కార్యాలయము, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు 14 సం.ల లోపు బాల బాలికలకు జిల్లాలో ప్రాచుర్యం పొందిన క్రీడలలో గ్రామీణ ప్రాంతములలో నిర్వహించబోయే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు (నాన్ రెసిడెన్షియల్) లకు గాను సీనియర్ క్రీడాకారులు/ జాతీయ స్థాయి క్రీడాకారులు/వ్యాయామ ఉపాధ్యాయులు నుండి దరఖాస్తులు కోరడమైనది. సీనియర్ క్రీడాకారులు/జాతీయస్థాయి క్రీడాకారులు ఐతే వారు సాదించిన ప్రగతికి సంబందించిన ధ్రువపత్రముల కాపీలను కూడా దరఖాస్తు వెంట జత పరచవలెను. ఒక్కొకరు ఏదేని ఒక్క క్రీడకు మాత్రమే శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తు చేసుకొనవలెను. గ్రామీణ ప్రాంతములలో స్థానికంగా వుండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించగలిగే వారు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తులను జి–19, జిల్లా యువజన క్రీడల కార్యాలయము, కలెక్టరేట్, నందు వ్యక్తిగతంగా 24 ఏప్రిల్ 2024 సాయంత్రం 4 గం. లోగా సమర్పించవలెను. ఇందుకు సంబందించిన ఇతర వివరములకు జిల్లా యువజన క్రీడల కార్యాలయము నందు సంప్రదించగలరని, జిల్లా యువజన క్రీడల అధికారి ఎం. పరంధామరెడ్డి తెలిపినారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం...



**కూకట్ పల్లి, ఏప్రిల్ 18 (వార్తాప్రభ):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో నూతనంగా ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ హాజరై స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి సోదరుడు నరేందర్ రెడ్డి, సంజీవ్ రెడ్డిలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు అందరుకలిసి సమిష్టిగా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జవహర్ నగర్కో-ఆప్షన్ సభ్యులు ఏర్పాటు చేసిన ఈద్- మిలాప్ కార్యక్రమం,



**జవహర్ నగర్, ఏప్రిల్, 19:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కో–ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూక్, ఏర్పాటు చేసిన ఈద్– మిలాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ముజ్జియుద్దీన్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు సదానంద్,రాజు యాదవ్,యూత్ అధ్యక్షులు వినయ్,కార్పొరేటర్లు కుతాడి శ్రీకాంత్,కుతాడి సాయి,వెంకటేష్ గౌడ్,యువరాజ్,కోటేష్ గౌడ్, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## తమ్మ చంద్రమౌళి కి బీసీ రాష్ట్ర నేత భేరి జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరీ రామచంద్ర యాదవ్ తమ్మ చంద్రమౌళి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ్మ చంద్రమౌళి నిండు నూరేళు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎప్పుడూ ఆనందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు కృష్ణ, బీసీ ఐక్యవేదిక శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు నరసింహ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక నాయకులు పట్లూరి కృష్ణమోహన్,మేడ్చల్ మల్కాజిగిరి మేదరి సంఘం అధ్యక్షులు శ్రీ కొంటు ముకుందం, నోముల ప్రవీణ్ కుమార్,యువ నాయకుడు కొంటు సుమన్,చైర్మన్ ఇస్మాయిల్ ,చేతి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎడిటోరియల్

## వైసీపీ ఒక్కసారిగా పుంజుకుందా ?

ఏపీలో పోలింగ్ డేట్ దగ్గరపడుతోంది. కచ్చితంగా లెక్క కడితే ఇరవై రోజులు కంటే ఎక్కువ టైం లేదు. అంటే ఏపీలో కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది అన్న మాట. మరి ఏపీలో రాజకీయం ఏ విధంగా సాగుతోంది. ఎవరి వైపు మొగ్గు ఉంది అన్నది కనుక చూస్తే గతానికి భిన్నంగా మెల్లగా ఏపీలో మార్పు అయితే కనిపిస్తోంది. మెల్లగా వైసీపీ పుంజుకుంటోంది అని తాజా రాజకీయ వాతావరణం చెబుతోంది అంటున్నారు.ఇక చూస్తే ఏపీ ఎన్నికల్లో కొత్త కొత్త మార్పులు చాలానే వస్తున్నాయి. ఇపుడు ఎక్కడ చర్చ పెట్టినా వైసీపీ పుంజుకుంటోంది అన్న టాక్ అయితే బాగా స్ప్రెడ్ అవుతోంది. సిద్ధం సభలతో వైసీపీకి ఒక్కసారిగా గ్రాఫ్ పెరిగింది అని అంటున్నారు.అది కూడా ఏపీలో రాజకీయం బాగా మారుతోంది అని రచ్చబండ వద్ద జరిగిన సమావేశాలను చూస్తే అర్థం అవుతోంది. అక్కడ చేరిన వారు అంతా ఈ విధంగానే చర్చించుకుంటున్నారు. క్రమంగా ఏపీ రాజకీయం వైసీపీకి అనుకూలంగా మారుతోంది అన్నది చిన్న స్థాయి మీటింగులలో వస్తున్న సారాంశంగా ఉంది.మరో వైపు చూస్తే ఇప్పటికే ఎంపిక చేసిన వైసీపీ అభ్యర్థులు జనాల్లోకి దిగిపోయారు వారు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతున్నారు అని అంటున్నారు. దాంతో కూడా వైసీపీ అనుకూల వేవ్ వస్తోంది అని కూడా ప్రచారం సాగుతోంది. ఒక విధంగా ఇది వైసీపీకి ప్లస్ గా మారుతోంది అంటున్నారు.మరో కీలక అంశం కూడా ఉంది అని అంటున్నారు. అదేంటి అంటే టీడీపీ జనసేన కూటమిలోకి బీజేపీ వచ్చి చేరడంతో ఒక్కసారిగా సీన్ చేంజ్ అయింది అని. అంటే కూటమి బలం కాస్తా తగ్గి బలహీనంగా మారింది అని అంటున్నారు. దాంతో వైసీపీ గ్రాఫ్ అమాంతం పెరిగింది అని కూడా విశ్లేషణలు వస్తున్నాయి.ఇక బీజేపీకి ఇచ్చిన పది అసెంబ్లీ సీట్లలో పెద్దగా వచ్చేవి అయితే లేవని కూడా లెక్క తేల్చేస్తున్నారు. అదే విధంగా జనసేన విషయం తీసుకుంటే ఆ పార్టీకి ఇచ్చిన సీట్లలో సగానికి సగం మంది ఓటమి పాలు అవుతారు అని అంచనాలు ఉన్నాయి. అంటే ఇరవై ఒక్క మందిలో పది మంది వరకూ గెలిచే చాన్స్ అయితే ఉందని అంటున్నారు.మరి ఈ రెండు పార్టీలు ఓడిపోయే సీట్లు కలుపుకుంటే వైసీపీకి ఇరవై దాకా సీట్లు జేబులో ఉన్నట్లే అని అంటున్నారు. ఇక టీడీపీ కూటమిలో పెద్దన్నగా ఉన్న టీడీపీ 144 సీట్లలో పోటీ చేస్తోంది. ఏపీలో అధికారం దక్కించుకోవాలంటే 90 సీట్ల దాకా కనీసంగా సాధించాలి. కానీ ఆ బిగ్ నంబర్ ని ఈ సీట్లతో టీడీపీ సాధించే అవకాశాలు అయితే ఉండవని అంటున్నారు.పైగా అది ఈజీ టాస్క్ కాదని అంటున్నారు. 144 సీట్లలో దాదాపుగా ప్రతీ సీటులో టఫ్ ఫైట్ ఇస్తేనే తప్ప 90 సీట్లు టీడీపీ సోలోగా గెలిచేందుకు వీలు లేదని అంటున్నారు. ఆ పరిస్థితి అయితే ఇపుడున్న రాజకీయ వాతావరణంలో అసలు ఉండదనే చెబుతున్నారు.ఇక గ్రేటర్ రాయలసీమగా చెప్పుకునే చిత్తూరు, కడప, కర్నూల్, అనంతపురం నెల్లూరు, ప్రకాశం వంటి చోట్ల డైరెక్ట్ ఫైట్ వైసీపీ టీడీపీల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీల ముఖా ముఖీ పోరులో వైసీపీకే మొగ్గు ఉందని లెక్కలు చెబుతున్నాయి. ఇక్కడ జనసేనకు పెద్దగా సీట్లు అయితే ఇవ్వలేదు. దాంతో ఆ పార్టీ ప్రభావం ఏమీ ఉండదని అంటున్నారు. అలాగే బీజేపీ పాత్ర కూడా ఏమీ ఉండదని అంటున్నారు.దాంతో రాయలసీమలో వైసీపీ మెజారిటీ సీట్లు సాధించి తన ఖాతాను పదిలం చేసుకుంటుంది అని అంచనాలు వేస్తున్నారు. ఇక్కడే మరో పాయింట్ కూడా ఉంది. బీజేపీకి రాయలసీమ పెద్దగా బలం లేదు కానీ ఆ పార్టీతో పొత్తు వల్ల టీడీపీ కొంప కొల్లేరు అయ్యే అవకాశాలు అయితే కచ్చితంగా ఉన్నాయని అంటున్నారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే చోట కానీ ఇతర బడుగు సామాజిక వర్గాలు ఉండే చోట కానీ బీజేపీ వల్ల టీడీపీకే ఇబ్బందిగా మారి యాంటీ ఓటింగ్ జరిగే చాన్స్ ఉందని విశ్లేషిస్తున్నారు.మొత్తంగా చూసుకుంటే 2014 ఎప్పటికీ 2024 కాదని అంటున్నారు. అది ఫ్రెష్ గా కుదిరిన పొత్తు. అప్పటికి మోడీ మోజు ఉంది. పవన్ క్రేజ్ ఉంది. బాబు అనుభవం అన్న ఆయుధం ఉంది. ఇపుడు అన్నీ చూసేసిన తరువాత మూడు పార్టీలు మళ్లీ జట్టు కట్టి జనం ముందుకు వచ్చాయి. దాంతో ఈ పొత్తులో రాజకీయ అవకాశ వాదం తప్ప రాష్ట్ర ప్రయోజనాలు ఏవీ లేవని జనాలు అనుకుంటున్నారు.రాష్ట్ర ప్రయోజనాలు అయితే కచ్చితంగా ప్రత్యేక హోదా మీద హామీ ఇవ్వాలి. అలాగే పోలవరం నిధులు ఇచ్చి పూర్తి చేయాలి. రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వాలి, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలి. కానీ ఇవేమీ లేకుండా విభజన హామీలు ఏ మాత్రం నెరవేర్చని బీజేపీని వెంటబెట్టుకుని టీడీపీ కూటమి కట్టడం వల్ల భారీగా రాజకీయ నష్టం జరుగుతోంది అని అంటున్నారు. ఇది పొలిటికల్ సర్కిల్స్ లో హాట్ హాట్ డిస్కషన్ గా ఉంది. సో ఓవరాల్ గా చూస్తే వైసీపీ పుంజుకుంది అన్న మాట అయితే వినిపిస్తోంది. చూడాలి మరి పోలింగ్ డే న జనాలు తీర్పు ఎలా ఉంటుందో.

## డిఎన్ఆర్ కు విజయం చేకూర్చండి దూలం స్వాతి.



**ముదినేపల్లి ఏప్రిల్ 19 (వార్తా ప్రభ)** రానున్న ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచారానికి కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు చిన కోడలు దూలం స్వాతి ఈరోజు మధ్యాహ్నం ముదినేపల్లి మండలం పెనుమల్లి-సంకర్షణపురం సచివాలయం పరిధిలోని వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం లో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి గా దూలం నాగేశ్వరరావు జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నారని.. జనాశీస్సులు కూడా వారిరువురికి అందించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రములో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దుర్భిక్ష పాలన పోవాలని,భవిష్యత్తు పచ్చగా ఉండాలని కోరుతూ..

## పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో కేశినేని చిన్ని నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న టిడిపి శ్రేణులు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 : (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో దుర్భిక్ష పాలన పోవాలని భవిష్యత్తు పచ్చగా ఉండాలని కోరుతూ విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి కేశినేని శివనాధ్ (చిన్ని ) ర్యాలీలో శుక్రవారం తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో డివిజన్లోని బూత్ కన్వీనర్లు, పలువురు తెలుగుదేశం సీనియర్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరా బత్తుల రమణ మాట్లాడుతూ విజయవాడ ఎంపీగా కేశినేని చిన్ని అఖండ విజయం సాధిస్తారని చెప్పారు.అలాగే పశ్చిమ లో బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి అఖండ విజయం సాధించడం ఖాయమని అన్నారు. తమ నాయకులు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాల ఆధ్వర్యంలో కేశినేని చిన్ని నామినేషన్ ర్యాలీకి తరలి వచ్చామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి గెలిచి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం 48వ డివిజన్ బూత్ కన్వీనర్లు మద్దినేని చెంచయ్య, పిళ్లా బంగారయ్య, బోయళ్ల కృష్ణ, బెవర జోగేశ్వరరావు, లొల్లా కరుణ్ కుమార్ ,రాయన రాజా, ఎస్.కె నాగూర్ , పిళ్లా సాయికుమార్ , ఇల్లిపిల్లి లక్ష్మి ,నాగోతి శ్రీనివాసరావు, సగురుపిళ్ల సింహాచలం, వరికుప్పల విజయ్, దాసరి నాగమణి, తెలుగుదేశం సీనియర్ నాయకులు సగురుపిళ్ల రమేష్ ,ఉప్పాడి రాము, ముచ్చిపల్లి శ్రీను, ఈది పార్వతి, పొన్నాడ రాము, రాయన రాజా , పేరా బత్తుల వీరకుమార్, ఎస్.కె.కాజా తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధికి ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం ఎంతో అవసరం

### సీనియర్ టిడిపి నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

### విజయవాడలో నామినేషన్ సందర్భంగా కేశినేని శివనాథ్ (చిన్ని) కి హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు అందజేసిన "ఆళ్ళ"



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి కోసం,రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం ఎంతో అవసరమని సీనియర్ టిడిపి నేత,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో విజయవాడ పార్లమెంట్ నుంచి ఎన్.డి.ఎ కూటమి టిడిపి అభ్యర్థి కేసినేని శివనాథ్ (చిన్ని) ఘనవిజయం సాధించాలని కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లోని ప్రఖ్యాత అభయాంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శుక్రవారం ఉదయం విజయవాడ గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కార్యాలయంలో నామినేషన్ వేయటానికి కు వెళుతున్న ఎన్.డి.ఎ కూటమి టిడిపి అభ్యర్థి కేసినేని శివనాథ్ (చిన్ని)ని సీనియర్ టిడిపి నేత సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు కలిసి స్వామి వారి శేష వస్త్రాన్ని అందించి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేసి పుష్ప గుచ్చం తో ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో అమరావతి రాజధాని,పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలి అంటే కేంద్ర ప్రభుత్వ మద్దతు ఎంతో అవసరమని దీని కోసమే తెలుగుదేశం పార్టీ బిజెపి, జనసేన తో ఉమ్మడి కూటమిగా ఏర్పడి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ముందుకు వెళుతున్నదని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, తిరువూరు, మైలవరం,నందిగామ, జగ్గయ్యపేట నియోజక వర్గాలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ సాగర్ నీరు రాని పరిస్థితిలో వాటికి ప్రత్యామ్నాయంగా గోదావరి నదీ జలాలను తీసుకువొచ్చే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రూ.4,900 కోట్లు మంజూరు చేసి రూ.2,900 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పూర్తి చేయగా ఈ వైసిపి ప్రభుత్వం ఆ పథకాన్ని అటకెక్కించింది అని తీవ్రంగా విమర్శించారు. ఈ మెట్ట ప్రాంతంలో సాగునీటి ఇబ్బందులను తీర్చే చింతలపూడి ఎత్తిపోతల పథకం సత్వరంగా పూర్తి కావాలి అంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎన్.డి.ఎ కూటమి టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) నీ గెలిపించుకోవాల్సిన చారిత్రాత్మకవసరం విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కోనేరు నాగేంద్ర కుమార్(నాని),ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో అగ్నిప్రమాదం ఏ రూపంలోనైనా ఏర్పడ్డా ప్రజల అప్రమత్తం అత్యంత అవసరం

### కొత్తపేట అగ్నిమాపక కేంద్ర ఫైర్ ఆఫీసర్ తలశిల శ్రీనివాసరావు హెచ్చరిక



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేసవిలో అగ్నిప్రమాదం ఏ రూపంలోనైనా ఏర్పడ్డాగాని ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట అగ్నిమాపక కేంద్ర ఫైర్ ఆఫీసర్ తలశిల శ్రీనివాసరావు హెచ్చరించారు. అగ్నిమాపక వారోత్సవాలు-2024అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆరవ రోజు కొత్తపేట అగ్నిమాపకఅధికారి తలశిల శ్రీనివాసరావు , మరియు అజిత్ సింగ్ నగర్ అగ్నిమాపక అధికారి సనక రమేష్,మరియు కేంద్ర సిబ్బంది అగ్నిమాపక కేంద్రమునకు దగ్గరలో ఉన్నటువంటి శ్రేయాస్ మల్టీస్పెషాలిటీహాస్పిటల్, చర్చి సెంటర్, భవానీపురం లో అగ్ని ప్రమాదాలకి సబంధించి అవగాహన కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముందుగా అగ్నిమాపక అధికారి వారి సూచనల మేరకుఅగ్నిమాపక వారోత్సవములకు సబంధించిన బ్యానర్ ని ప్రదర్శిస్తూ, అగ్నిమాపక సిబ్బంది చేత అవగాహనకు సబంధించిన కరపత్రాలను యాజమాన్యానికి మరియు హాస్పిటల్ సిబ్బందికి పంపిణీ చేశారు.అవగాహన కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక అధికారి టీ. శ్రీనివాసరావు అగ్నిప్రమాదాలను ఏ విధంగా సంభవిస్తాయో తెలియచేస్తూ, ముఖ్యంగా ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ వంటి అగ్నిప్రమాదాల గురించి హాస్పిటల్ సిబ్బందికి మరియు ప్రజలకి అవగాహన కల్పిస్తూ ఒక వేల అనుకోకుండాఇటువంటి అగ్ని ప్రమాదాలు జరిగినపుడు పాటించాల్సిన మెలుకువల గురించి పలు సూచనలు ఇవ్వటంజరిగింది. అదే విధంగా ప్రమాదాలు జరిగినపుడు ప్రజలని రక్షించే క్రమంలో భాగంగా, అగ్నిమాపక సిబ్బందిచేత ఫైరెమెన్ రెస్క్యూ డ్రిల్స్ ప్రదర్శించటం జరిగింది. అదేవిధంగా హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటుచేసినటువంటి కార్బన్డైఆక్సైడ్ ఎక్టింగ్విషెర్స్, డ్రై కెమికల్ పౌడర్స్ వంటి అగ్నిమాపక పరికరాలు గురించివివరిస్తూ, అదేవిధంగా వాటిని ఎలా వినియోగించాలో సిబ్బందికి మరియు ప్రజలకి ప్రదర్శన తో తెలియచేస్తూ, అవగాహనకార్యక్రమం ద్వారా మరియు స్వచ్ఛందంగా వారి చేత ప్రమదాలని నివారించే నైపుణ్యాన్ని ప్రదర్శించటం జరిగింది.



## పెద్ది రెడ్డి ని కలిసిన ఆకుల శ్రీనివాస కుమార్



**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో వైఎస్ఆర్ పార్టీ తరపున నామినేషన్ వేస్తున్న సంధర్భంగా తిరుపతిలో ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. విజయవాడ నుండి కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. ప్రసాదాలు,శాలువా, అక్షింతలు తీసుకువెళ్ళు అయనకు అందచేశారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ 13వ సారి శాసన సభ్యులుగా వైఎస్ఆర్ పార్టీ తరపున నామినేషన్ వేస్తున్న సందర్భంగా కనక దుర్గ అమ్మవారు, తిరుమల శ్రీవారి అస్సీసులు ఉండాలని, అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం కల్పించాలని కోరుకుంటూ కలసి అభినందనలు తెలియ చేయడం జరిగిందని వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాస కుమార్ తెలిపారు.



## పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ నామినేషన్ ఊరేగింపు లో పాల్గొన్న పోతిన

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు పోతిన వెంకట మహేష్ పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోకృష్ణా గుంటూరు జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ ఎంపీ అయోధ్య రామిరెడ్డి నామినేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ కేశినేని నాని , నగర మేయర్ భాగ్యలక్ష్మి , ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల, మరియు కార్పొరేటర్ చైతన్య రెడ్డి, సీనియర్ ముస్లిం మైనార్టీ వైసీపీ నాయకులు గౌస్ మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు కుట్రలు పన్నే రాజకీయ పార్టీలకు ఓటెయ్యకండి

### జై భారత్ నేషనల్ పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు (రాము) పిలుపు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పదవుల కోసం తప్ప ప్రజల కోసం పనిచేసే రాజకీయ పార్టీలన్నీ దుర్మార్గపు పాలన చేస్తున్నాయని అలాంటి వారికి ఓట్లెయవద్దని జై భారత్ నేషనల్ పార్టీ విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు (రాము) పిలుపునిచ్చారు. శుక్రవారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొండ ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్టానికి రాజధాని ఏర్పాటును విస్మరించారు.రైల్వే శాఖ రాష్ట్రానికి సరైన ప్రజా రవాణా వ్యవస్థ మెరుగైన చౌకర్యాలు అమలుకు చేయలేదు. విశాఖపట్నం ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల తదితర ముఖ్యమైన, కీలకమైన అంశాలపై సరైన నిర్ణయాలు తీసుకునే దిశగా ఏ రాజకీయ పార్టీలు ముందుకు రావడంలేదు. అందుకే ప్రజాహిత పాలన కావాలంటే రాష్ట్రంలో, విజయవాడలో జై భారత్ నిషా పార్టీ అధికారంలోకి వచ్చేలా బ్యాటరీ టార్చి గుర్తుపై ఓటెయ్యండి అంటూ తన వాణి కొండప్రాంత వాసులకు పోతిన రాము మైకు మైకు ద్వారా వినిపిస్తున్నారు.

## సిఎం జగన్ సమక్షంలో వైసీపీ లో చేరిక



**కాకినాడ/గుంటూర్లు,ఏప్రిల్ 19 (వార్తాప్రభ):** కాకినాడ జిల్లా రాజానగరం నియోజకవర్గం ఎస్.టి రాజపురం నైట్ స్టే పాయింట్ నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి 18వ రోజు బస్సుయాత్ర ప్రారంభమైంది. గుంటూరు జిల్లా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుంచి పలువురు ముఖ్య నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాకినాడ జిల్లా ఎస్.టీ. రాజపురం స్టే పాయింట్ వద్ద గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలకు ముఖ్యమంత్రి కండువా వేసి వైయస్సార్సీపీలోకి ఆహ్వానించారు టీడీపీ నుంచి వైయస్సార్సీపీలో మాజీ కార్పొరేటర్ ఎస్.కె.సైదా, మొండి బండ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణ, టీడీపీ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు మేకల మాధవ యాదవ్ చేరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విడదల రజిని పాల్గొన్నారు.

## భీమవరం లో అతిరాత్ర మహోత్కృష్ట సోమయాగం

### డాక్టర్ గజల్ శ్రీనివాస్, అధ్యక్షులు, సేవ్ టెంపుల్స్ భారత్.




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భీమవరంలో శ్రీ ఉమా రామలింగేశ్వర ట్రస్ట్ , నెలమూరు వారి ఆధ్వర్యంలో, బ్రహ్మశ్రీ జంధ్యాల శ్రీనివాస్ సుబ్రహ్మణ్య శర్మ వారి పర్యవేక్షణలో 15 మే 2024 నుండి 25 మే 2024 వరకు భీమవరం పట్టణం లోని డి.ఎన్ ఆర్ కళాశాల గ్రౌండ్స్ లో అతిరాత్ర మహోత్కృష్ట సోమయాగం నిర్వహించనున్నారని, రాజ శ్యామల, పుత్ర కామేష్ఠి, దశమహావిద్యా సహిత అతిరాత్ర మహాయగం కూడా నిర్వహిస్తారని డా.గజల్ శ్రీనివాస్, అధ్యక్షులు, సేవ్ టెంపుల్స్ భారత్. తెలిపారు. ఎంతో మంది పీఠాధిపతులు, మహా సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. చెరుకువాడ రంగశాయి, కంతేటి వెంకట్రాజులు ఈ యాగానికి సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారని తెలిపారు.



## కేశినేని శివ నాథ్ (చిన్ని) గెలుపు కోసం పాస్టర్లతో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీయే కూటమి టిడిపి ఎమ్ పి అభ్యర్థిగా నామినేషన్‌వేస్తున్న సందర్భంగా శుక్రవారం వేలాది మందీ క్రైస్తవులు పాల్గొన్నారు. కేశినేని శివనాద్ (చిన్ని) బీజేపీ జనసేన బలపరిచిన తెలుగుదేశం విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి గా నామినేషన్ సందర్భంగా యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అప్పికట్ల జవహర్ ఆధ్వర్యంలో బేతేస్థ ఫుల్ గాస్పెల్ మినిస్ట్రీస్ పాస్టర్ కాటూరి మోజెస్ , జీసస్ కాల్స్ మరియు ఆర్సీఎం చర్చి ఫాదర్స్‌పాస్టర్ సతీష్ , పాస్టర్ ఏసురత్నం , పాస్టర్ జాన్ కుమార్ , పాస్టర్ జక్రయ్య , తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద, అంబేద్కర్ స్టాట్యూ వద్ద కి ప్రార్థనలు చేసి జపమాలను కాటూరి మోజేష్ సమర్పించారు. అలాగే ఏసుప్రభు ప్రతిమను అప్పికట్ల జవహర్ చేతులతో అందించారు. 24 గంటల ప్రార్ధనలోఈ ప్రతిమను అప్పికట్ల జవహర్ ఉంచి జపమాలను కేశినేని శివనాథ్ (చిన్ని) మరియు వారి టీము మిగిలిన ఏడు నియోజకవర్గ అభ్యర్థులు ముఖ్యంగా గద్దె రామ్మోహన్ రావు ,సుజనా చౌదరి, గురించి బెథెస్తా ఫుల్ గాస్పల్ మినిస్ట్రీస్ మిగిలిన మినిస్ట్రీస్ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పికట్ల జవహర్ , వేలాది మంది క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## ప్యాపిలిలో మంత్రి బుగ్గన భారీ రోడ్ షో

ప్యాపిలి పట్టణంలో మంత్రి బుగ్గన సమక్షంలో భారీగా చేరికలు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న 500 కుటుంబాలు

గుత్తిలో వివాహ వేడుకకు హాజరైన ఆర్థిక మంత్రి

ప్యాపిలిలో కమతం భాస్కర్ రెడ్డి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరు



**ప్యాపిలి, నంద్యాల ఏప్రిల్ 19 ( వార్తా ప్రభ ప్రతినిధి ):** ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పినట్లే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు వెల్లువెత్తాయి. ప్యాపిలి పట్టణంలోని 500 కుటుంబాలు మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ప్యాపిలి, కలచట్ల, ఎస్.రంగాపురం, నల్లబల్లి గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆర్థిక మంత్రి బుగ్గన ఆహ్వానించారు. మహిళలు పెద్దఎత్తున తరలి వచ్చి పార్టీలో చేరడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం నింపుతుందని మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ప్యాపిలి మండలంలో మంత్రి బుగ్గన చేపట్టిన అభివృద్ధి గతంలో తమ ప్రాంతంలో మరే నాయకుడు చేయలేదని మంత్రి కృషిని కొనియాడారు. భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని మంత్రి బుగ్గన చేపట్టిన అభివృద్ధివల్ల ప్యాపిలి స్వరూపమే మారిపోయిందన్నారు. అందుకు కృతజ్ఞతగా మహిళలకు మంత్రి బుగ్గన అభివాదం చేశారు. ప్యాపిలి పట్టణంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నాయకత్వంలో భారీ రోడ్ షో జరిగింది. వందలాది జనం మధ్య పట్టణంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. వందలాది మంది మంత్రి రోడ్ షోకు హాజరై తమ మద్దతు తెలిపారు. అడుగడుగునా పూలమాలలు వేస్తూ మంత్రికి హారతులు పట్టారు. అక్కడి నుంచి మంత్రి శ్రీరామా టాకీస్, నడిమిగేరి. నేసేపేట మీదుగా ప్రచారం నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద మంత్రికి క్రేన్ సాయంతో గజమాలతో ఘనస్వాగతం పలికారు. గడపగడపకు తిరుగుతూ మంత్రి చేసిన అభివృద్ధిని తెలిపే కరపత్రాలను అందజేస్తూ వారికి ప్యాపిలి ప్రగతిని మంత్రి స్వయంగా వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్యాపిలికి వచ్చిన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మంత్రికి విజయ తిలకం దిద్ది హ్యాట్రిక్ విజయం బుగ్గనదేనంటూ పార్టీ శ్రేణులు నినదించాయి. అనంతరం పట్టణంలోని బీసీ కాలనీ హుసేనాపురం వీధుల్లో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ జనంతో మమేకమయ్యారు. అనంతరం గుత్తిలో జరిగిన జెరిబండ వారి పెళ్లి వేడుక కార్యక్రమంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ హాజరయ్యారు. మూడు ముళ్లతో ఒక్కటైన నూతన వధూవరులు శివకృష్ణారెడ్డి, గ్రీష్మనందినిలను మంత్రి బుగ్గన ఆశీర్వదించారు. అనంతరం ప్యాపిలి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమతం భాస్కర్ రెడ్డి గృహ ప్రవేశానికి మంత్రి బుగ్గన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామి రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, మాజీ జడ్పీటిసి దిలీప్ చక్రవర్తి , సింగిల్ విండో అధ్యక్షులుబోరెడ్డి రాము, అడ్వకేట్ నాగభూషణం రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు రామచంద్రారెడ్డి, రాజా మురళీకృష్ణ, చిన్న సుంకయ్య, శ్రీనివాసరెడ్డి , వెంకటేశ్వర రెడ్డి, రజనీ రెడ్డి, గండికోట చిన్న రామాంజనేయులు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల సందర్శన

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని



తుమ్మలపాలెం, గుంటుపల్లి, ఈలప్రోలు, దాములూరు, చిలుకూరు, కాచవరంలో 21 పోలింగ్ కేంద్రాలను మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉమాదేవి శుక్రవారం సందర్శించారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో లైట్లు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు మరియు నీరు, తాగునీరు, ర్యాంప్ లు, చుట్టూ రక్షణను తనిఖీ చేశారు. అక్కడక్కడా చిన్నచిన్న అవసరాలు గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్ఎం, పీఎస్ లను కోరారు. పాఠశాలలకు సెలవులు ఇచ్చే లోపు పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# పేదల ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి రాబోతోంది

### 'విధ్వంసం' పుస్తకం.. ముమ్మాటికీ బాబు కరపత్రిక –రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

**రెడ్డిగూడెం ఫిబ్రవరి 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆత్మస్తుతి పరనింద అన్న తీరున రాష్ట్రంలోని ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. గత ఐదేళ్లుగా చంద్రబాబు డైరెక్షన్లో పచ్చ పత్రికలు వండివారుస్తున్న విషపు రాతలనే తిరిగి విధ్వంసం పుస్తకం రూపంలో పొందుపరిచారని ఆరోపించారు. కేవలం ఎన్నికల వేళ రాష్ట్ర ప్రభుత్వంపై, సీఎం జగన్ పైన కాలకూట విషాన్ని చిమ్మేందుకే రచయిత ఆలపాటి సురేష్ కుమార్ ఈ పుస్తకాన్ని రాశారని మండిపడ్డారు. ప్రజలందరూ సీఎం జగన్ తోనే ఉన్నారన్నది బాబు మాటల్లోనే అర్థమైపోయిందని.. కనుకనే రాష్ట్రంలో ఏదో జరిగిపోతున్నట్లు ప్రజలను మభ్యపెట్టేందుకు ఇటువంటి పుస్తకాలు రాయిస్తున్నారన్నారు. ఇటీవల తన గొప్పను చాటుకుంటూ ఓ పుస్తకాన్ని కూడా విడుదల చేయించిన బాబు.. ఇప్పుడు విధ్వంసం పుస్తకం పేరుతో మరో కొత్త డ్రామాకు తెరదీశారన్నారు. కుర్చీలు మడత పెడతామనడంలోనే బాబు విధ్వంసకర ఆలోచనలు ప్రజలకు అర్థమైపోయిందన్నారు. వాస్తవానికి అసలు విధ్వంసం 2019లోనే ఓట్ల రూపంలో ప్రజలు చూపించారని.. కనుకనే కోలుకోని రీతిలో టీడీపీ భూస్థాపితం అయిందన్నారు. ఆనాడు 5 కోట్ల మంది ఆంధ్రులు సృష్టించిన ఆగ్రహ విధ్వంసంలో నారా లోకేష్ సహా అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు, బాబు మాయ మేనిఫెస్టో, జన్మభూమి కమిటీల అవినీతి మొత్తం కొట్టుకుపోయాయన్నారు. ఆ కక్షతో మాట్లాడే ప్రతీసారి ప్రజలను బానిసలుగా చంద్రబాబు చిత్రీకరిస్తున్నారని మల్లాది విష్ణు మండిపడ్డారు. టీడీపీకి ఓటు వేస్తే ఒకలా, ఓటు వేయకపోతే బానిసలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

**మనసులో మాట పుస్తకం ఏమైంది బాబు..** అధికారం కోసం నోటికొచ్చినట్లు మాట్లాడటం బాబుకి కొత్తేమీ కాదని మల్లాది విష్ణు విమర్శించారు. రాష్ట్రం అప్పులపాలు అయిపోతోందని ఓ వైపు దొంగ ఏడుపులు ఏడుస్తూనే.. మరోవైపు 6 గ్యారంటీలంటూ ఏవిధంగా హామీలు ఇస్తున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు చెప్పినవన్నీ చేసి చూపామని.. కనుకనే యుద్ధానికి సిద్ధమని సీఎం జగన్ పిలుపునిచ్చినట్లు మల్లాది విష్ణు చెప్పారు. కానీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని ఒంటరిగా ఎదుర్కొనే సత్తా బాబుకి ఏమాత్రం లేదని ఎద్దేవా చేశారు. కనుకనే వ్యక్తిత్వ హననం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఆనాడు ఎన్టీఆర్ కుర్చీ లాక్కోవడానికి ఎంత వ్యక్తిత్వ హననం చేశారో ప్రజలకు తెలియని విషయం కాదన్నారు. ఎదురువారిపై బురదచల్లి రాజకీయ లబ్ధిపొందాలనే నీచమైన స్వభావం కలిగిన వ్యక్తి చంద్రబాబు అని నిప్పులు చెరిగారు. ఐదేళ్ల కాలంలో ఈ ప్రభుత్వం సాధించిన విజయాలను కీర్తించకపోయినా పర్వాలేదు కానీ వాస్తవాలు చెప్పే ధైర్యం బాబుకి లేకపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రభుత్వం సాధించిన విజయాలపై ఏ వేదికపైన అయినా తాను బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. పేద ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా మనసులో మాట పేరుతో ఏకంగా ఒక పుస్తకమే ముద్రించిన చంద్రబాబుకి.. ఈ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. ఇవాళ బాబు పక్కన ఉన్న పవన్.. ఆనాడు టీడీపీ విధ్వంసకర పాలనపై ఎన్ని ప్రసంగాలు



ఊగిపోతూ ఇచ్చారో గుర్తుచేసుకోవాలన్నారు. పైగా 'బాబు జమానా అవినీతి ఖజానా' అని దాదాపు 2003 లో పుస్తకం వేసిన కమ్యూనిస్టులు నేడు బాబు అడుగులకు మడుగులొత్తడం బాధాకరమన్నారు. చివరకు విశాలాంధ్ర మిత్రులు కూడా బాబు ట్రాప్ లో పడటం శోచనీయమన్నారు.

**నిలకడ లేని వ్యక్తి పవన్ కళ్యాణ్** జనసేన అధినేత పవన్.. నిలకడ లేని వ్యక్తి అని మల్లాది విష్ణు వ్యాఖ్యానించారు. డబుల్ స్టాండ్ పవన్ కి కొత్తేమీ కాదని.. వాలంటీర్ల విషయంలోనూ అదే రీతిలో వ్యవహరిస్తున్నార్నారు. పవన్ వి స్థిరత్వం లేని మాటలని.. 2018%--%19 మధ్య తెలుగుదేశాన్ని, నారాలోకేష్ ను, కేంద్రంలోని బీజేపీని పవన్ తిట్టినన్ని తిట్లు ఎవరూ తిట్టలేదన్నారు. మళ్లీ ఇప్పుడు వారితో కలిసి ప్రయాణం చేస్తూ.. మంచి చేస్తున్న ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని ధ్వజమెత్తారు. 2014 నుంచి 2018 వరకు టీడీపీతో పాటు బీజేపీతో దోస్తీ చేసిన పవన్.. చంద్రబాబు పాలనలో జరిగిన దుర్మార్గాలు, హత్యలు, మారణ హోమాలపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలంతా సీఎం వైఎస్ జగన్ వెంటే ఉన్నారన్న అక్కసు, సంక్షేమ పాలనలను చూసి ఓర్వలేనితనం పవన్ మాటల్లో స్పష్టంగా కనిపించిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనేందుకు టీడీపీ, జనసేన బలం సరిపోదని మల్లాది విష్ణు అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రతిపక్ష నేతలుగా ఉండటం ఈ రాష్ట్ర దౌర్భాగ్యమని.. అధికారంలో ఉన్నంత కాలం పేదలకు భవిష్యత్తు లేకుండా చేశారని ఆరోపించారు. కనుక విశ్వసనీయత లేని వీరి మాటలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ నమ్మరని.. 2024 లో మళ్లీ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## సింగ్ నగర్ ఘటన మూలాలు అన్నిబొండా ఉమా కార్యాలయం చుట్టే తిరుగుతున్నాయి

- అధికారులను బెదిరించడం ఎంత వరకు సమంజసం
- దాడికి పాల్పడిన వారు బోండా ఉమా తో ఎందుకు టచ్ లో ఉన్నారు
- సతీష్ తల్లిదండ్రులు బోండా ఉమా ఇంటికి ఎందుకు వెళ్లారు
- ఏ 2గా ఉన్న దుర్గారావు బోండా ఉమా ఇద్దరు పక్కపక్కన కూర్చొనే ఈ దాడీ చేయించారు
- దాడికి మూల కారకులు చంద్రబాబు బోండా ఉమా లే
- 28 వ,డివిజన్ ప్రచారంలో వెలంపల్లి ఆరోపణలు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు,శుక్రవారం నియోజకవర్గంలో స్థానిక 28వ డివిజన్ రైల్వే కాలనీ తదితర ప్రాంతాలలో స్థానిక డివిజన్ ఇంచార్జ్ కనపర్తి కొండా మరియు తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న హయాంలో చేకూరిన లబ్ధిని వివరిస్తూ కరపత్రం అందచేసి ప్రజలతో మాట్లాడుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడితూ డివిజన్ పర్యటనలో భాగంగా 28వ డివిజన్ పరిధిలో పర్యటించడం జరిగిందన్నారు. వైస్సార్సీపీ హయాంలో డివిజన్ అభివృద్ధి జరిగిందన్నారు. అందరికి అన్ని సంక్షేమ పథకాలు అందయాన్నారు. ప్రతి ఒక్కరు మంచిగా ఆదరిస్తున్నారన్నారు. ప్రతి డివిజన్లో మంచి మాకు ఆదరణ వస్తుందన్నారు. దాన్ని చూడలేక మా మీద దాడులు చేస్తున్నారన్నారు. పూటకో మాట మాట్లాడే వ్యక్తి బోండా ఉమా అని అన్నారు. బోండా ఉమా కి మానవత్వం ఉందా అని ప్రశ్నించారు. నిలకడ లేని వ్యక్తి బోండా ఉమా అని పేర్కొన్నారు. బాగా ఆవేశంలో ఉన్నాడు ఏది పడితే ఆడి మాట్లాడుతున్నాడన్నారు. మూలాలు అన్ని బొండా ఉమా కార్యాలయం చుట్టే తిరుగుతున్నాయన్నారు. అధికారులను బెదిరించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పై అత్యాచారయతనం జరిగితే అధికారులు విచారణ జరపడం తప్ప అని ప్రశ్నించారు. ఎస్సీలను బీసీలను ఈ విధంగా వాడుకునే వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఉన్నత స్థానాల్లో కూర్చోబెట్టారన్నారు. ఎస్సీలను బీసీలను చంద్రబాబు రౌడీలుగా తయారు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. చంద్రబాబు ఏనాడు ప్రజలకు మంచి చేయలేదు మీరు జాగ్రత్తగా ఉండండి అయ్యా అని ప్రజలు మాకు తెలియజేస్తున్నారన్నారు. కన్నుకు దెబ్బ తగిలి ఇబ్బంది పడుతుంటే నా మీద దుష్ప్రచారం చేయడం సబబు కాదన్నారు. కంటికి దెబ్బ తగిలిన నిత్యం నేను ప్రజల్లోనే ఉంటున్నాను అన్నారు. దాడికి పాల్పడిన వారు బోండా ఉమా తో ఎందుకు టచ్ లో ఉన్నారో ఉమా సమాధానం చెప్పాలని అన్నారు. సతీష్ తల్లిదండ్రులు బోండా ఉమా ఇంటికి ఎందుకు వెళ్లారు అని ప్రశ్నించారు. బోండా ఉమా అనే చేయించాడని దుర్గారావు చెప్తున్నాడన్నారు. ఇంతకంటే సాక్షాలు ఏమి కావాలన్నారు. నడిరోడ్డుపై ముఖ్యమంత్రి గారి పై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడం తప్ప అని ప్రశ్నించారు. బోండా ఉమా కి డిపాజిట్లు గల్లంతవుతాయన్నారు. బోండా ఉమా మరియు తన ఇద్దరు కొడుకులు రౌడీయిజానికి పాల్పడుతున్నారన్నారు. బోండా ఉమా రౌడీయిజానికి అడ్డుకట్ట వేస్తామన్నారు. ఈ కేసులో ఏ 2గా ఉన్న దుర్గారావు బోండా ఉమా ఇద్దరు పక్కపక్కన కూర్చొని ఈ డాడీ చేయించారు అని ఆరోపించారు. ఈ కోణంలో పోలీసు అధికారులు దర్యాప్తు చేయాలన్నారు. దుర్గారావు అనేటువంటి వ్యక్తి బోండా ఉమా కి ప్రధాన అనుచరుడు అన్నారు. దాడికి మూల కారకులు చంద్రబాబు బోండా ఉమా అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి, ఎమ్మెల్సీ రూహుల్లా,28వ డివిజన్ సీనియర్ నాయకులు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ నామినేషన్

## డిఎన్ఆర్ దళిత ద్రోహి, కామినేని శ్రీనివాస్ కు నాకు మధ్య ప్రధాన పోటీ.– బొడ్డు నోబుల్.



**కైకలూరు ఏప్రిల్ 19 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,బొడ్డు నోబుల్ కైకలూరు మండలం,కైకలూరు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు, నామినేషన్ దాఖలు చేశారు. భారీ ర్యాలీగా సుమారు పదివేల మందితో ర్యాలీగా కైకలూరు కోరుకొల్లు సెంటర్ నందుగల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఫైర్ స్టేషన్, మార్కెట్ యార్డ్,గాంధీ బొమ్మ సెంటర్, మసీదు సెంటర్, ఎండిఓ ఆఫీస్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సిపిఎం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, కైకలూరు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన బొడ్డు నోబుల్ అభిమానులు మధ్య తీన్మార్ డప్పులతో సందళ్లతో ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ కార్యాలయంలో తన నామినేషన్ ను శుక్రవారం దాఖలు చేశారు. ఈ సందర్భంగా బొడ్డు నోబుల్ మాట్లాడుతూ, డిఎన్ఆర్ అనే వ్యక్తి దళిత ద్రోహి అని అతని వల్లే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నేను దూరమయ్యానని, వార్డు మెంబర్ కు గెలవలేవు అన్నాడు, డిఎన్ఆర్ కంటే ముందే నేను ఎంపీటీసీగా గెలిచానని తెలియజేశారు. నాకు కామినేని శీను బాబుకు మధ్య ప్రధాన పోటీ అని డిఎన్ఆర్ అని వ్యక్తి



మూడో స్థానానికి పరిమితం అవుతాడని బొడ్డు నోబుల్ అన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా బొడ్డు నోబుల్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అన్ని రాజకీయ పార్టీలు కలిసి మెలిసి ఉండాలి- ఎస్.ఐ. వి.సతీష్




**జగ్గయ్యపేట ఏప్రిల్ 19 (వార్తప్రభ)** జనరల్ ఎలక్షన్ సందర్భం తిరుమలగిరి గ్రామంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఎలక్షన్స్ జరిగే వరకు ఎటువంటి గొడవలు జరగకుండా ఉండేందుకు అందరూ కలిసిమెలిసి ఉండాలని స్వచ్ఛందంగా ఓటును వినియో గించుకునేలా చూడాలని శుక్రవారం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. అని చిల్లకల్లు ఎస్ఐ.వి. సతీష్ తెలిపారు. ఏవైనా సందర్భాల్లో మనస్పర్థలు వెళ్తే ఎవరికి వారు స్వచ్ఛందంగా గొడవలు కు పోకుండా కలిసిమెలిసి ఉండాలని,విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉంటారు కాబట్టి గొడవలకు ఎవరు వెళ్ళద్దు. యువత భవిష్యత్తును పాడు చేసుకోవద్దు. కలిసి మెలిసి ఓటు వినియోగించుకోండి భావితరాలకు దిక్సూచిగా నిలవండి అని ఎస్ ఐ వి సతీష్ వారిని కోరగా మూకుమ్మడి గా తిరుమలగిరి గ్రామస్తులు వారి సంఘీభావాన్ని తెలిపారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం ఎన్నికల ప్రచార పర్వం లో యువనేత వసంత ధీమంత్ సాయి.

**రెడ్డిగూడెం ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి ):** శుక్రవారం సాయంత్రం రెడ్డిగూడెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ యువనేత ధీమంత్ సాయి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్, విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) లను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళలు హారతులు పట్టి అశీర్వదించగా గ్రామస్తులు ఘనంగా స్వాగతిస్తూ



ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలను కలిసి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రావాలన్నా ఆంధ్రరాష్ట్రం ఆర్థికంగా బలపడాలన్నా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐటిడిపి సభ్యులు పాల్గొన్నారు.

## ఉంటే మేలు! మేలు!



కలువలు ఉంటే
కొలనుకు అందము
విలువలు ఉంటే
బ్రతుకుకు అర్థము
తరువులు ఉంటే
నిలుపును ప్రాణము
గురువులు ఉంటే
దొరుకును జ్ఞానము
వలువలు ఉంటే
మేనుకు లాభము
మగువలు ఉంటే
ఇంటికి క్షేమము
పల్లెలు ఉంటే
కడుపుకు మెతుకులు
పిల్లలు ఉంటే
గృహమున శుభములు
పువ్వులు ఉంటే
రువ్వును తావులు
నవ్వులు ఉంటే
పెరుగును సొగసులు
భానుడు ఉంటే
చీకటి దూరము
పెద్దలు ఉంటే
శోభస్కరముజి

**-గద్వాల సోమన్న**
9966414580

# గోదావరి ఇసుక పేరుతో కమర్షియల్ దందా

**ఒక ట్రాక్టర్ కు 8,500 నుండి 9,500 వరకు బేరసారాలు**

**రామకృష్ణ థియేటర్ సందులో గోదావరి ఇసుక డంప్**

**పెద్ద వంగర మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి**

**కమర్షియల్ దందాకు తొర్రూరును అడ్డగా మార్చుకున్న వైనం**

**చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

**తొర్రూర్ ఏప్రిల్ 19(వార్తా ప్రభ)**గత కొంతకాలంగా గోదావరి ఇసుక



పేరుతో కమర్షియల్ ఇసుక దందాకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. పెద్ద వంగర మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉన్న రామకృష్ణ థియేటర్ ఎదురు గల్లీలో గోదావరి ఇసుక పేరుతో కమర్షియల్ ఇసుక దందా గత కొంత కాలంగా కొనసాగిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుకకు రూ: 8500 నుండి 9500 వరకు వసూలు చేస్తున్నాడని, నూతన గృహ నిర్మాణం యజమానులు చెప్పుకొస్తున్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ధనార్జనే ధ్యేయంగా కమర్షియల్ ఇసుక దందాకు అడ్డాగా మార్చుకొని పేద మధ్యతరగతి కుటుంబాలకు, ఇసుక అందని ద్రాక్ష లాగా మార్చడంతో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి కమర్షియల్ దందాలకు పాల్పడుతున్న వ్యక్తులను, రెవెన్యూ అధికారులు కంట్రోల్ చేయకపోవడంతో, స్థానిక ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున రెవెన్యూ అధికారులు ఇలాంటి దందాలను, సత్వరమే నిలిపివేయాలని, స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ అంశంపై తొర్రూరు మండల రెవెన్యూ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో ఎటువంటి చర్యలు చేపడతారోవేచి చూడాల్సిందే?

# రాష్ట్ర అభివృద్ధికి సైకిల్ గుర్తుకు ఓటేయండి

## కొండపల్లిలో ఎన్నికల ప్రచారం తెదేపా అభ్యర్థి వసంత



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):-**మైలవరం నియోజకవర్గ తేదేపా అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శుక్రవారం కొండపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో పాటు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ) మరియు బిజెపి నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. మహిళలు హారతులు ఇచ్చి వసంత కృష్ణ ప్రసాద్ ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వసంత మీడియా తో మాట్లాడుతూ తనతోపాటు విజయవాడ పార్లమెంటు అభ్యర్థి శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) కూడా కూడా తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలన్నారు.రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ పథకాల గురించి పొందుపరిచిన కరపత్రాలను ప్రతి ఇంటిలో తన కుటుంబ సభ్యులకు అందజేశారు.ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి రావలసిన ఆవశ్యకత గురించి వివరించారు. మీ ఆశీస్సులు, దీవెనలు తప్పనిసరిగా తనకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.బీజేపీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కైకలూరు నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న వైసిపి.

**కొడాలి వినోద్ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు టిడిపిలో చేరిక.**

**ముదినేపల్లి ఏప్రిల్ 19 (వార్తా ప్రభ)**కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి



మండలం,వనుదుర్రు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు వీరమల్లు శ్రీనివాసరావు,పొన్నూరు రామకృష్ణ ,వీరమల్లు నాగేశ్వరరావు,వీరమల్లు నాంచరియ్య,కట్టా శ్రీనివాసరావు,పడమట గణపతి,బొల్లా రామ్మోహనరావు,పోసిన శివ,పొన్నూరు రెడ్డి,పొన్నూరు సంతోష్,వీరమల్లు సూర్యనారాయణ,వీరమల్లు సుధీర్,వీరమల్లు మాణిక్యాలరావు,రాజులపాటి శ్రీనివాసరావు,దేవరబోయిన ఆంజనేయులు, దేవరబోయిన కొండా,చిమటి రామకృష్ణ,వీరమల్లు అయ్యప్ప,బోయిన అనిల్,నంగెడ్డ శ్రీనివాసరావు,వీరమల్లు రామకృష్ణ,శొంఠి రవీంద్ర,చిమట శివనాగరాజు, మారగానీ శివకుమార్,బోల్లా సుబ్బారావు,పోతగాని వెంకటేశ్వరరావు, బొల్లా గురవయ్య,వీరమల్లు నాగమణి,కాగిత సరస్వతి,కానేటి వాకలమ్మ,పడమట పద్మ,పొన్నూరు నాగమల్లేశ్వరరావు, బొల్లా నరసమ్మ,వీరమల్లు కృష్ణకుమారి,చిట్టిబొమ్మ తాలమ్మ మరియు షుమారు 150 కుటుంబాలు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంఛార్జి కొడాలి వినోద్ గారి ఆధ్వర్యంలో వైసీపీ నీ వీడి తెలుగుదేశంపార్టీలో జెరడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కొత్తా నాగేంద్రకుమార్ ఎక్స్ ఎంపీపీవీరమల్లు నరసింహారావు ,జనసేన మండల పార్టీ అధ్యక్షులు వీరంకీ వెంకటేశ్వరరావు ,మాజీ నీటి సంఘం అధ్యక్షులు పోసిన పాండురంగారావు ,మండల కార్యదర్శి బొంగు రవికుమార్,నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు దావు నాగరాజు, మాజీ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వీరమల్లు రాంబాబు,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పంతగానీ సురేష్,కట్టా సత్యనారాయణ,దాకరం సర్పంచ్ జాస్తి రాజా,తొటా వెంకటేశ్వరరావు,వీరమల్లు సుబ్బారావు వారికి తెలుగుదేశంపార్టీ కండువా కప్పి పార్టీలోకి కండువా కప్పి స్వాగతం పలికారు.

# శ్రీరాం తాతయ్య కి బ్రహ్మరథం పట్టిన తాళ్లూరు, మాచినేనిపాలెం, కాకరవాయి గ్రామస్తులు



**వత్సవాయి ఏప్రిల్ 19 (వార్తప్రభ)**ఎన్నికల ప్రచారంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో వత్సవాయి మండలం, తాళ్లూరు, మాచినేని పాలెం,కాకరవాయి గ్రామాలలో టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాలలో పర్యటించిన శ్రీరాం తాతయ్య కి తాళ్లూరు, మాచినేనిపాలెం, కాకరవాయి గ్రామస్తులు హారతులతో బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూఘన స్వాగతం పలికిన తాళ్లూరు, మాచినేనిపాలెం, కాకరవాయి గ్రామస్తులకు తాతయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వచ్చేనెల 13న జరగనున్న ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా కేశినేని శివనాద్ (చిన్ని) కి, ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఓట్లు అభ్యర్థించడానికి ఎన్.డి.ఏ కూటమికి మాత్రమే అర్హత ఉంది వైసీపీకి ఏ మాత్రం అర్హత లేదన్నారు. గ్రామాలలో చూస్తుంటే ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నారా చంద్రబాబునాయుడు ఏ విధంగా గ్రామాలు అభివృద్ధి చేశారో తెలుస్తుందన్నారు.ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు టిడిపి ఆధ్వర్యంలోనే వేశారన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఒక్క సిమెంట్ రోడ్డు కూడా వేయలేదు అన్నారు మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సిమెంట్ రోడ్లు, డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ సిస్టములు ఈ విధంగా ఎన్నో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదవారి శ్రేయస్సు కోసం పేదవారి ఇంటిలో పెళ్లి అయితే చంద్రన్న పెళ్లి కానుక ఇచ్చామన్నారు. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే చంద్రన్న బీమా ఇచ్చామన్నారు. పేదవారు చదువుకుంటే వారికి విదేశీ విద్యకు 10 లక్షలు అందించామన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ లోన్లు కార్లు, ట్రాక్టర్లు కూడా ఇప్పించమన్నారు ఈ వైసిపి ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్లు మొత్తం కూడా దారి మళ్లించి ఆ నిధులు కూడా స్వాహా చేశారన్నారు. మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉచిత ఇసుక పాలసీ ఇస్తే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ఇసుక దోపిడీ చేస్తూన్నారన్నారు. ఈ నియోజకవర్గంలో నాయకులు, రాష్ట్ర నాయకులు అందరూ కూడా ఇసుక దోపిడీ చేస్తూ, మట్టి దోపిడీ చేస్తూ చివరికి పేదవారి రేషన్ బియ్యం కూడా ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేస్తూ పేదవారి బియ్యానికి కూడా కక్కుర్తి పడ్డ నాయకులు ఈ వైసిపి నాయకులు అన్నారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికిన దాని మూలాలు ఆంధ్ర రాష్ట్రంలోనే ఉన్నాయన్నారు.తాళ్లూరు, మాచినేని పాలెం కాకరవాయి గ్రామాలలో ప్రధాన సమస్యలు త్రాగు నీరు,సైడ్ డ్రెయిన్లు, ఇళ్ళ స్థలాలు కావాలని ప్రజలు అభ్యర్థించారు,రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అని వచ్చిన వెంటనే ప్రజల సమస్యలు తీరుస్తామని తాతయ్య గారు హామిని ఇచ్చారు.

**భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో**

18 ఏళ్ళు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 లు."తల్లికి వందనం" పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15,000 లు."దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం.ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్లు లేని ప్రయాణం.ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 20 లక్షలు ఉద్యోగాలు.ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ. 3,000 లు. అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20.000 ల ఆర్థిక సహాయం. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి. వారికి అన్ని విధాల అండగా నిలుస్తాము అన్నారు.ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్. ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు.పేదలను సంపన్నులను చేస్తామని తాతయ్య ఓటర్ల కు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, బిజెపి నాయకులు అన్నెపాగా ప్రపుల్ల శ్రీకాంత్, జనసేన నాయకులు బాడిశ మురళీకృష్ణ మరియు తాళ్లూరు మాచినేనిపాలెం ఎంపీటీసీ బొల్లా వెంకటేశ్వరరావు, కాకరవాయి గ్రామ సర్పంచ్ గుర్రం రామారావు వివిధ గ్రామాల టిడిపి,బిజెపి,జనసేన పార్టీలలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ నామినేషన్ పర్వంలో గజ మాలలతో భారీ ర్యాలీ

**బ్యాంకుల్లో ప్రజాధనం బకాయిలు ఎగవేతదారులను తరిమికొట్టాలి**

**పశ్చిమంలో మతోన్మాదులకు చోటు లేదు**

**పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బ్యాంకుల్లో ఉన్న ప్రజాధనాన్ని అప్పుగా తీసుకొని వేలాది కోట్లను ఎగవేసిన దొంగలను పశ్చిమ నియోజకవర్గ ప్రజలు తరిమికొడతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ ఆసిఫ్ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిట్నర్నింగ్ కార్యాలయంలో తన నామినేషన్ను శుక్రవారం దాఖలు చేశారు. ఈ సందర్భంగా పంజా సెంటర్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరారు. కేరళా డప్పు విన్యాసాలు, జానపద కళారూపాలు, తీన్మార్ సందడ్లు, పులివేషాలు,. డప్పుల విన్యాసాల మధ్య కోలాహలంగా ర్యాలీని నిర్వహించారు. అరకిలోమీటర్కు పైగా పార్టీ శ్రేణులు తరలిరాగా ఆసిఫ్ తన నామినేషన్ దాఖలు చేయటానికి బయలుదేరారు. తొలుత వినాయకునిగుడి, చర్చిల్లో పూజలు నిర్వహించిన ఆసిఫ్ పంజా సెంటర్లోని దర్గాలోనూ ప్రార్ధనలను నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రుహుల్లా, ఏపీ ఇండస్ట్రియల్ డవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ బండి నాగేంద్ర పుణ్యశీల, నాయకుడు పోతిన మహేష్ తదితరులు వాహనంపై ఆశీనులు కాగా వేలాది మంది కార్యకర్తలతో నామినేషన్ దాఖలు చేయటానికి తరలివెళ్లారు. బ్యాంకులకు డబ్బులు చెల్లించి సూజనా పోటీ చేయాలి ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడుతూబ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులను చెల్లించి ఆ తరువాత విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరి పోటీ చేయాలని ఎంపీ కేశినేని నాని డిమాండ్ చేశారు. అప్పుడే నియోజకవర్గం అభివృద్ధి గురించి మాట్లాడాలని, ప్రజలను ఓట్లు అడగాలని సూచించారు. ఆసిఫ్ నామినేషన్లో పాల్గొన్న కేశినేని నాని మాట్లాడుతూ ఆసిఫ్కు పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరూ బ్రహారథం పట్టారన్నారు. ప్రజల అండతో రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఆసిఫ్ గెలుపొందనున్నారని చెప్పారు. ప్రధానంగా సుజనాచౌదరి ప్రజాధనాన్ని అప్పులుగా తీసుకొని బ్యాంకులను మోసం చేసిన ఆయనకు ప్రజలు బుద్ది చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సుజానచౌదరిపై మనీలాండరింగ్, ఈడీ కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు. పశ్చిమంలో మతోన్మాదులకు చోటు లేదుఅన్ని మతాలు, కులాలు శాంతియుత వాతావరణంలో ఒక మినీ భారతదేశంగా కొనసాగే పశ్చిమ నియోజకవర్గంలో మతోన్మాద శక్తులకు చోటు లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ అన్నారు. నామినేషన్ దాఖలు చేసిన ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీ కూటమి తరుపున పశ్చిమంలో పోటీ చేస్తున్న వ్యక్తులు పిట్టలదొరలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు సింగ్పూర్ అంటూ ప్రజలను మాయ చేశారని, అప్పుపడే ఆయన వారసుడు సుజనాచౌదరి సైతం సింగపూర్ చేస్తానంటూ ప్రజలను మోసం చేయటానికి యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. పశ్చిమంలో సుజనా అవసరం ప్రజలకు లేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 450 కోట్ల అభివృద్ధిని చేసిందన్నారు. సుమారు 850 కోట్ల రూపాయాల మేర సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలకు అందించిందన్నారు. ఇప్పటి వరకూ ప్రజాక్షేత్రంలో లేని వ్యక్తి ఇప్పుడు ఓట్లు అడుగుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో సుమారు 12 డివిజన్లలో కొండలు ఉన్నాయని, వాటి గురించి తెలుసా అని ప్రశ్నించారు. ప్రధానంగా పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డా అన్నారు. మూడో సారి గెలిచి హేట్రిక్ సాధిస్తుందని చెప్పారు. టీడీపీ కూటమిని నియోజకవర్గం నుంచి తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన తనతో ప్రజలు వేలాదిగా తరలిరావటం ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు అఖండ మెజార్టీతో తనను గెలిపిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఉమ్మడి అభ్యర్థిగా కె.ఆర్ మురహరి రెడ్డి నామినేషన్ దాఖలు



**ఎమ్మిగనూరు ఏప్రిల్ 19 (వార్తప్రభ)** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కె ఆర్ మురహరి రెడ్డి, నామినేషన్ దాఖలు చేశారు. వారితో పాటు పార్టీ శ్రేణులు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ జన నీరాజనం పలికారు. శుక్రవారము పట్టణంలోని స్థానిక బిజెపి పార్టీ కార్యాలయం నుండి ఎస్బిహెచ్ కాలనీ, సోమప్ప సర్కిల్ మీదుగా వేలాది మంది కార్యకర్తలతో ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన ఎమ్మిగనూరు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కె అర్ మురహరి రెడ్డి,చేశారు. ఉమ్మడి అభ్యర్థిగా బీఫామ్ రావచ్చు ఒకవేళ రాకపోతే 2014 మాదిరిగా ఫ్రెండ్లీ కాంటెస్ట్ కింద అభ్యర్థిగా పోటీ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కిరణ్ .జిల్లా బి ఎల్ ఉపాధ్యక్షులు నారాయణ. జనసేన అధ్యక్షులు . జనసేన యూత్ అధ్యక్షులు బజారి మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రానున్న ఎన్నికల సమరానికి తాము సై అంటూ కదంతొక్కిన ఎర్రదండు

**అరుణవర్ణశోభితంగా మారిన పాతబస్తీ దారులు**

**కోలాహలంగా సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు నామినేషన్**

**డప్పు చప్పుళ్లు, కార్యకర్తల కదనోత్సాహంతో అద్భుతంగా సాగిన ర్యాలీ**

**అడుగడుగునా ఎర్రపూలు చల్లి అపూర్వ స్వాగతం పలికిన పశ్చమ ప్రజలు**

**స్వచ్ఛందంగా తరలి వచ్చిన సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కమ్యూనిస్టులకు కంచుకోట విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో శుక్రవారం ఎర్రదండు కదంతొక్కింది. మండు టెండలో ఎలో ఎర్రజెండా రెపరెపలాడింది. ఓట్ ఫర్ వర్కర్స్.. వీ వాంట్ కామ్రేడ్ నినాదాలతో పశ్చిమ నియోజకవర్గం మార్మోగింది. ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు నామినేషన్ కార్యక్రమం ఆద్యంతం కోలాహలంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కేఎల్ రావు పార్క్ వద్ద నుంచి భవానీపురంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు సాగిన ర్యాలీ ఉత్సాంగా సాగింది. ఎర్రచీరలు ధరించిన మహిళా కార్యకర్తలు, ఎర్రచొక్కాలు ధరించిన పురుష కార్యకర్తలు ఎర్రజెండాలు పట్టుకుని క్రమశిక్షణతో ముందునడువగా... స్వచ్ఛందంగా తరలివచ్చిన సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు వేలాదిగా వారి వెంట సాగుతూ ఎర్రదండు ర్యాలీని విజయవంతం చేశారు. డప్పు చప్పుళ్లు, కార్యకర్తల నృత్యాల నడుమ ర్యాలీ అద్భుతంగా సాగింది. కలరా హాస్పిటల్, చిట్టినగర్, తమ్మిన పోతరాజు రోడ్(కేటీ రోడ్), నెహ్రూ బొమ్మ సెంటర్, రథం సెంటర్, కుమ్మరిపాలెం సెంటర్ వరకూ సాగింది. ఈ ర్యాలీకి స్థానికులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులపై ఎర్రపూల వర్షం కురిపించి తమ మద్దతును తెలిపారు. ఈ ర్యాలీ ఇటు కమ్యూనిస్టు పార్టీ శ్రేణుల్లో.. అటు ఇండియా కూటమి పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాం నింపింది.

# రెండో రోజు రెండు నామినేషన్లు

**జగ్గయ్యపేట ఏప్రిల్ 19 (వార్తప్రభ)** నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియలో




భాగంగా నామినేషన్ల స్వీకరణ గురువారం నుండి ప్రారంభమైంది. మొదటిరోజు ఐదు నామినేషన్లు దాఖలవగా రెండవ రోజు శుక్రవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. రిటర్నింగ్ అధికారి జగ్గయ్యపేట వారి కార్యాలయం నందు అప్పారావు కర్నాటి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరుపున 6వ నామినేషన్ దాఖలుహొచేయటంహొజరిగినది. మరియు శ్రీరాం రాజగోపాల్ తెలుగు దేశం పార్టీ తరుపున ( కొత్తమాసు మల్లిఖార్జునరావు) 7వ నామినేషన్ దాఖలు చేయటం జరిగినది. రెండు రోజులకు కలిపి మొత్తం నియోజకవర్గంలో ఏడు నామినేషన్లు దాఖలు అయ్యాయి.

# సొంతగూటికి టిడిపి కార్యకర్త డొక్కా బాబురావు



**జగ్గయ్యపేట ఏప్రిల్ 19 (వార్తప్రభ)**మండలం, షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన డొక్కా బాబురావు గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు వైఎస్ఆర్ పార్టీలో చేరాలని ఒత్తిడి చేసి నిన్న వైసిపి పార్టీ కండువా కప్పారు. కానీ ఇష్టం లేకపోయినా పార్టీ కండువా కప్పడంతో తిరిగి మరల శుక్రవారం శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులను అభివృద్ధి పథంలో తీసుకురావటమే ప్రధాన లక్ష్యం- కరిసే మధు

**వత్సవాయి ఏప్రిల్ 19 (వార్తప్రభ)**వత్సవాయి గ్రామంలో లోని కొలిమి



కార్మికులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో పెరిగిన నిత్యవసర ధరలు చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయి ,కొలిమి కార్మికులకు జీవన విధానం రోజురోజుకీ అప్పుల బాధలతో కొట్టుమిట్టాడుతున్నారు,పూట గడవక అనేక కుటుంబాలు తమ యొక్క జీవన విధానాన్ని మార్పు చేసుకొని,నాటికి మూడు పూటలా భోజన వసతిని చేసే స్థితిలో లేరని,పలువురు కొలిమి కార్మికులు ప్రచారంలో కరిసే మధుతో తమ యొక్క గోడని విన్నవించుకున్నారు.అనేక కుటుంబాలు వైద్యం అందక రకరకాల సమస్యలతో ఆడవాళ్లు రక్తహీనత సమస్యతో, పోషక విలువలు లేక చాలామంది కార్మికుల మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొలిమి కార్మికులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎం కొత్తూరులో టీడీపీ కండువా కప్పుకున్న వైసీపీ నేత భీమరాజు




**రౌతులపూడి,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం, ఎం. కొత్తూరు గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైఎస్సార్సీపీ ని వీడి నియోజకవర్గం ఎన్ డి ఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థిని వరుపుల సత్య ప్రభ రాజా సమక్షంలో టీడీపీలో చేరారు ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో స్టేట్ ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ వంతు భీమరాజు, సచివాలయం కన్వీనర్ గంటిమల్ల శివ, యాదల సత్యనారాయణమూర్తి, ప్రసాదుల లోవరాజు, కాపూరి నాగరాజు, జర్తా సూరిబాబు,వంతు రాంబాబు,వంతు రాజుబాబు, యాదల భీమరాజు,వంతు యర్రాపాత్రుడుకు సత్య ప్రభ రాజా టీడీపీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారికి కృతజ్ఞతలు తెలియజేసారు

## భక్తులను ఆకట్టుకున్న రాయన శ్రీనివాసరావు శిష్య బృందం ఆంధ్ర నాట్య ప్రదర్శన



**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** బెజవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులను చిన్నారుల ఆంధ్ర నాట్య ప్రదర్శన ఎంతో ఆకట్టుకున్నాయి. శ్రీ కనకదుర్గమ్మ వారి దేవస్థానము లొ చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం సాయంత్రం విజయవాడ కు చెందిన నాట్యాచార్యులు రాయన శ్రీనివాసరావు శిష్య బృందంచె ఆంధ్రనాట్య ప్రదర్శన జరిగినది .ఈ నృత్యాల్లో నవ్య, శ్రావణి , తిలోత్తమ లీలలాస్య ,హేమ, అపర్ణ ,లక్ష్మి చైత్ర, మీనాక్షి ,పీయుష , జశ్విత ,మదులిక లతో కుంభ హారతి, అలరింపు , సంధ్యా సమయం, దశావతారములు , థిల్లాన ,శివకైవారం తదితర అంశాలను వారు ప్రదర్శించగా భక్తులు కరాలధ్వనులతో ఆ ప్రాంగణం మార్మోగింది.

## ఎస్సీ ఎస్టీలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

● చిరమణ లో ఎన్నికల ప్రచారంలో ఆనం రామనారాయణ రెడ్డి



**అనుమసముద్రంపేట,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులను గిరిజనులను వైసిపి ప్రభుత్వం మోసగించిందనిమాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం ఏఎస్ పేట మండలంలోని చిరమణ మదారాబాదు మామిడి చెట్ల పల్లిగ్రామాల్లో ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనం రామనారాయణ రెడ్డికి ఘన స్వాగతం పలికారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరుటిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని ఆ పాలన ను అంతమొందించాలని ప్రజలను కోరారు వైయస్సార్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా ఉన్న విజయ్ సాయి రెడ్డి16 మాసాలు జైలుకెళ్ళి బయటికి వచ్చి విషపూరిత మద్యాన్ని తయారుచేసే కంపెనీలు పెట్టి డబ్బులు దోచుకునే వ్యక్తి ఒకరని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న వ్యక్తి రోడ్లు వేయకుండానే ప్రజాధనాన్ని దోచుకుని టోల్ వసూలు చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేసులు సైతం పెట్టించుకున్న వ్యక్తి ఒకరని ఎద్దేవా చేశారు టిడిపి పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఅన్ని ప్రాంతాల్లోని గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాల మంచి కోరే వ్యక్తి అని తెలిపారు తాను ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చిరమణ గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేసివాటర్ అందించడం జరిగిందనితెలిపారు రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు తనను గెలిపించుకుంటే ఒక సేవకుడిగా పని చేస్తానని ఒక అవకాశం కల్పించాలని కోరారు ఏ ఎస్ పేట మండలంలో తను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మోడల్ పాఠశాల కేజీబీవీ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అలాగే సోమశిల ఉత్తర కాలువ ను పొడిగించి అనేక గ్రామాలకు జలాలను అందించడం జరిగిందని తెలిపారు ఇంకా కొన్ని గ్రామాలకు రావాల్సి ఉందని వాటిని కూడా చేపడతామని తెలిపారు అలాగే మండలంలో రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు పదేళ్ల క్రితం చేసిన పనులు తప్ప మరి ఏమీ అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల ప్రణాళిక ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలిపారు. దీపం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు కల్పిస్తామని తెలిపారు. అలాగే ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయల చొప్పున అందజేయడం జరుగుతుందని తెలిపారు మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు సౌకర్యం టిడిపి ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు.అయితే వైసీపీ ప్రభుత్వం అమ్మబడి ద్వారా 15000 ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే కేవలం కుటుంబంలో చదువుకునే ఒక్కరికి మాత్రమే 13 వేల రూపాయలు మాత్రమే ఇచ్చిమోసగించారని తెలిపారు.అలాగే రైతు భరోసా లోను ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు.అలాగే టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే 4000 రూపాయల పింఛన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఒక్క అవకాశం కల్పించాలని సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తాళ్లూరు గిరినాయుడుకాటంరెడ్డి రవీంద్రారెడ్డి చిరమణ మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీహరి నాయుడుకాటంరెడ్డి నరసింహారెడ్డి ఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల టిడిపినాయ కులు నంది వివేకానందారెడ్డి జి నరసయ్య షేక్ ఖాజా మియా కాటంరెడ్డి శైలజ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పంతం నానాజీ నామినేషన్

● వేలాదిగా తరలి వచ్చిన అభిమానులు ● కూటమి ప్రభుత్వమే అధికారం చేపట్టనుందని ధీమా ● అధికార పార్టీ వారు దొంగ నోట్లు పంచి ఓట్లు కొనుగోలు చేసే ప్రయత్నం






**కాకినాడ రూరల్,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) నామినేషన్ కార్యక్రమానికి విశేషంగా తరలివచ్చిన తన అభిమానులకు జనసైనికులకు తెలుగుదేశం, బిజెపి,నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఇంత అభిమానం చూపిస్తు నా గెలుపుకు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కు అహర్నిశలు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.తాను గెలిచిన వెంటనే గత ఐదు సంవత్సరాలుగా వెనుకబడిన కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని సీనియర్ టిడిపి నాయకులు పిల్లి సత్యనారాయణ మూర్తి దంపతులతో కలిసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని అన్నారు. అలాగే పేద మధ్య తరగతి వారికి ప్రభుత్వం తరపున రావలసిన అన్ని పదకాలను అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనతో ప్రజలు విసుగు చెందారని ,అక్కడ జగన్ నీ, ఇక్కడ కన్నబాబుని గద్దె దించాలని ప్రజలు స్వచ్ఛందంగా జనసేన పార్టీ లోనికి చేరుతున్నారన్నారు.పెద్ద ఎత్తున మహిళలు చేరడం శుభ సూచకం అని అన్నారు . వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో కనీస మౌలిక సదుపాయాల్ని కల్పించడంలో విఫలమైందని . కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే నియోజకవర్గం లోని మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. వైద్యం పరంగా కాకినాడ జిజిహెచ్ వద్ద ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజలకు చికిత్సలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కన్నబాబు ఈ ఐదేళ్లలో ఉత్సవ విగ్రహాల ఉన్నారే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని ఎన్నికలకు ముందు రోజు ఓటర్లను మభ్య పెట్టేందుకే దొంగ పట్టాలను పంపిణీ చేయనున్నారని కాకినాడ సిటీలో పెద్ద దొంగ,రూరల్ లో చిన్న దొంగ దోపిడీ రాజకీయాలు చేస్తున్నారని,ఇప్పటికే కాకినాడ రూరల్ లో దొంగ నోట్ల వ్యాన్ తిరుగుతున్నట్లు తమకు అనుమానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కో కో-ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి,సినీ నటుడు పృథ్వీరాజ్, టిడిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, జనసేన జిల్లా అధ్యక్షుడు రామస్వామి,నూరుకుర్తి వెంకటేశ్వరరావు,డా.చప్పిడి వెంకటేశ్వర రావు, సీతయ్య దొరగారు, రాష్ట్ర,జిల్లా మండల, గ్రామ స్థాయి నాయకులు,జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 'మన చంద్రన్న-అభివృద్ధి, సంక్షేమ విజనరీ' పుస్తకావిష్కరణ



**అమరావతి, ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని, పార్టీ సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి. జనార్థన్ రూపొందించిన 'మన చంద్రన్న%-%అభివృద్ధి, సంక్షేమ విజనరీ' పుస్తకాన్ని నేడు చంద్రబాబునాయుడు తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ పుస్తకం ప్రధానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1995%-% 2004 మధ్య చంద్రబాబు నాయుడు 9 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా, 2014-19 మధ్య నవ్యాంధ్రప్రదేశ్‌కు 5 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన మొత్తం 14 సంవత్సరాలలో వివిధ రంగాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను ఆయా రంగాల వారీగా అందించారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా 2004-14, 2019-2024 మధ్య మొత్తం 15 సంవత్సరాల్లో నిర్వహించిన ప్రజా పోరాటాలు, ఉద్యమాలను సైతం ఈ పుస్తకంలో ప్రస్తావించారు. 2004లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేపట్టి విస్తృత సామాజిక, సేవా కార్యక్రమాలను సైతం క్లుప్తంగా పొందుపరిచారు. 'చంద్రబాబు నాయుడు పేరు చెబితే ఏద్కైనా పథకం గుర్తుకొస్తుందా?' అని చౌకబారుగా విమర్శిస్తున్న వారికి చంద్రబాబు నాయుడు ఏం చేశారో తెలియ చెప్పేందుకు ఒక దార్శనికుడైన పాలకుడు అధికారంలో ఉంటే ప్రజలకు జరిగే మేలు ఏమిటో మరోసారి గుర్తు చేసేందుకే 'మన చంద్రన్న%-%అభివృద్ధి, సంక్షేమ విజనరీ' పుస్తకాన్ని తేవడం జరిగిందని పుస్తక రచయిత టి.డి.జనార్థన్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు ఏ విధంగా చరిత్రగతిని మార్చాయో అందరూ తెలుసుకోవాలని, ఆయా రంగాలలో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపిన వైనాన్ని, జాతీయ స్థాయిలో సాధించిన విజయాల్ని, సామాజిక న్యాయం చేయడానికి రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం ని, లోక్‌సభ స్పీకర్‌గా జీయంసి బాలయోగిని, శాసనసభ స్పీకర్‌గా ప్రతిభా భారతిని ఎంపిక చేసిన ఖ్యాతి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని టి.డి. జనార్థన్ పేర్కొన్నారు. 'వ ు న చంద్రన్న%-%అభివృద్ధి, సంక్షేమ విజనరీ' పుస్తకాన్ని ఆవిష్కరించిన నారా చంద్రబాబునాయుడు రచయిత టి.డి. జనార్ధన్‌ను అభినందించారు. విమర్శకుల నోటికి తాళం వేసేలా పుస్తకంలోని అంశాలు ఉన్నాయన్నారు. ఈ పుస్తక రూపకల్పనలో పాలు పంచుకున్న కాసరనేని రఘురామ్, విక్రమ్ పూల, విజయభాస్కర్, డిజైనర్ కె.శ్రీనివాస్, ఐకాన్స్ మధుసూదన్ రాజు తదితరులను నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అభినందించారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

● కేబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి నారాయణరావు



**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** విద్యార్థులు వడదెబ్బ తగలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో పశ్చిమ నియోజక వర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా హెూమియో మందుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంపిణీని ప్రారంభించిన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వడగాలులు పెరిగే అవకాశం ఉందన్నారు. హెూమియోపతి మాత్రల వల్ల చక్కటి ఉపశాంతి కలుగుతుందని, వడదెబ్బను ఎదుర్కొనేటటువంటి శక్తి శరీరంలో తయారు అవుతుందన్నారు. విద్యార్థులు కనీస జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో ఎక్కువగా తిరగకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసరస్లు కల్మాబేగం, డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, జే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికీ ప్రచారం



**కీసర,నాగారం, ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా నాగారం మున్సిపల్ పరిధిలోని సాయి దుర్గ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించిన నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ఇంటింటికీ తిరిగి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి హస్తం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటరు లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంగ హరిబాబు, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, చక్రపాణి గౌడ్, ర్యాల సన్నీ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సిద్ధం కావాలి

● శ్రేణులకు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పిలుపు

**నందవరం,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని వైస్సార్సీపీ గ్రామ,పంచాయతీ నాయకుల,కార్యకర్తలతో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి,బుట్టా శివ నీలకంఠ గార్లు సమావేశం నిర్వహించడం జరిగింది.వారు మాట్లాడుతూ జరగబోయే ఈ ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తీసుకురావాలని సమయం దగ్గర పడుతుంది కాబట్టి ప్రతి వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వైస్సార్సీపీ పార్టీ అనుబంధ విభాగాలలో ఉన్న అందురు కూడా కలసికట్టుగా ఉండి ప్రతి గడపకు వెళ్ళి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధించిన సంక్షేమ పథకాలు వివరించి లబ్ధిపొందిన విషయాన్ని తెలియజేస్తూ గడప ముంగిట్లో సంక్షేమం కావాలంటే, అభివృద్ధి జరగాలంటే, అందరికి మంచి చేసే ప్రభుత్వం కావాలంటే,అవినీతి లేని పాలన కావాలంటే,గ్రామాల్లోనే పరిపాలన కావాలంటే మళ్ళీ జగనన్న సీఎం కావాలి అందుకోసం ప్రతి ఒక్క వైస్సార్సీపీ సైనికులు ఈ ఎన్నికల సమరంలో యుద్ధం చెయ్యడానికి సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ నందవరం మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ ,వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి ,వైస్సార్సీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు విరుపాక్షి రెడ్డి జడ్పీటీసీ నితిన్ చారకవర్తి ,వైస్సార్సీపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ,వైస్సార్సీపీ మండల సీనియర్ నాయకులు కె ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి ,భీమిరెడ్డి ,వెంకటేష్ రెడ్డి గపాల్గొన్నార జేసియ-స్ మండల అధ్యక్షులు చాంద్ భాష ,సర్పంచులు,ఎంపీటీసీలు,మండల నాయకులు,గ్రామ,పంచాయితీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతనం నుండి క్షమశిక్షణ ఎంతో అవసరం -ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి



**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** చిన్న తనం నుండే క్షమశిక్షణతో పేరిగేందుకు పాఠశాలల యాజమాన్యం, తల్లిదండ్రులు కృషి చేయాలని గుడివాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. గాయత్రి అన్నారు. శుక్రవారం స్థానిక రవీంద్రభారతీ ఇంగ్లీషు మీడియం చిన్నారులు యుకెజీ నుండి 1వ తరగతి లోకి వెళ్ళేందుకు స్నాతకోత్సవం మెడల్స్, సర్టిఫికెట్లులను జడ్జి గాయత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్బంగా జడ్జి గాయత్రి మాట్లాడుతూ రవీంద్రభారతీ లో విద్యను అభ్యసించే చిన్నారుల క్రమశిక్షణ అశ్చర్యానికీ గురి చేసిందన్నారు. గతంలో జరిగిన సైన్సు, మేథమేటిక్సి, ఓలింపియాడ్స్ జాతీయ, అంతర్ జాతీయ పతకాలు సాధించడం వారికి కూడ నేడు బహుమతులు అందజేయడం గొప్ప విషయమన్నారు. క్షమశిక్షణతో చదివితే ఉన్నత శిఖారాలు అధిరోహించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రభారతీ ఎజియం దేవేంద్ర, డీన్ శ్రీకాంత్, ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

● జిల్లా వ్యాప్తంగా ఘనంగా లచ్చన్న వర్ధంతి

(పుట్టి కృష్ణప్రసాద్)



**పెడన,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్ర స్థాయి. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. ఆయనగురించి- సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి నేతాజి స-ుభాష్ చంద్రబోస్ జయంతి ధర్మతేజ మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గొపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. ఆనాడే ఆయన చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో పనిచేశాడు. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని స్వాతంత్ర్యోద్యమం లో దూకాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బార-ువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. 1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను బంధించి రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. రాజకీయాలకూ సంఘ సంస్కరణ లకు సంబంధమేర్పరచి గాంధీజీ స్వాతంత్ర్యోద్యమాలు నడిపాడు. అందులోని భాగమే అంటరాని తనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడులచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించాడు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు. ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. నిడుబ్రోలులో రంగా స్థాపించిన రైతాంగ విద్యాలయంలో తొలిజట్టు విద్యార్థులలో లచ్చన్న ఒకడు. ఆ విశ్వవిద్యాలయంలో పొందిన శిక్షణ అతని భావి జీవితానికెంతో ఉపకరించింది. జమీందారీ వ్యతిరేక పోరాటానికి ఆయనను నడుము బిగించేటట్లు చేసింది. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించాడు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయరైనాడు. స్వాతంత్ర్యోద్యమంలో చివరి పోరాటం క్విట్ ఇండియా ఉద్యమం. 1942లో జరిగిన ఈ ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనాడు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షుడయ్యాడు. 1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించ డానికై ఏర్పడిన ఆంధ్రసంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాథం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గం లోనూ, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశాడు. 1961లో రాజాజీ స్వతంత్ర పార్టీ ఏర్పాటు చేశాడు. ఆ పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశాడు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా గౌడ చరిత్ర ఒక మంచి మనిషీ ప్రజాహృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది. ఈయన 2006 ఏప్రిల్ 19 న జాతి నుండి దూరమయ్యారు

## గుడివాడ చరిత్రను తిరగ రాయగల సత్తా ఉన్న రాము చేతిలో..

# అహంకారి కొడాలి నానికి ఓటమి ఖాయం -ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

- ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన 100రోజుల లోపు మున్సిపల్ ఆఫీస్‌కు ఉక్కు కఠారి పేరు : వెనిగండ్ల రాము
- గుడివాడలో కోటి యాభై లక్షల నిధులతో యాదవ కళ్యాణ మండపాన్ని నిర్మిస్తానని ఎంపీ బాలశౌరి సందేశం..







**గు**డివాడలో యాదవ సంఘీయుల ఆత్మీయ సమావేశం.. పాల్గొన్న నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిగా సంఘీయులు.. దద్దరిల్లిన యాదవ గర్జన -వెనిగండ్ల రామును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని సంఘ పెద్దల తీర్మానం.. సారథి, వెనిగండ్ల సమక్షములో వైసీపీ ఎంపీటీసీ అంగడాల వీరాంజనేయులు, పలువురు యాదవ సంఘీయులు టీడీపీలోకి చేరికలు.. సమావేశంలో ఘనంగా జరిగిన ఎమ్మెల్యే సారథి పుట్టినరోజు వేడుకలు..

**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** గురువారం సాయంత్రం స్థానిక ఏలూరు రోడ్ లోని ఇంజనీరింగ్ కళాశాల ఆడిటరియం నందు యాదవ సంఘీయుల ఆత్మీయ సమావేశం ఆట్టహాసంగా నిర్వహించారు. ఈ సమావేశంలో నూజివీడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మరియు పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, గుడివాడ టిడిపి అభ్యర్థి మరియు ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సారథి పుట్టినరోజు వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా దద్దరిల్లిన యాదవ గర్జన -వెనిగండ్ల రామును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని సంఘ పెద్దలు తీర్మానం చేశారు. ఎమ్మెల్యే సారథి -టిడిపి అభ్యర్థి రాములను గజ మాలలతో పలు గ్రామాల యాదవ సంఘాల పెద్దలు సత్కరించారు. అలాగే సారథి -రాముల సమక్షంలో వైసీపీ ఎంపీటీసీ అంగడాల వీరాంజనేయులు, పలువురు యాదవ సంఘీయులు టిడిపిలో చేరారు. ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన సమావేశం లో నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిగా సంఘీయులు పాల్గొన్నారు. గుడివాడ ముద్దుబిడ్డ ఉక్కు కఠారి విగ్రహాన్ని కొత్త మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కొడాలి నాని మోసం చేశాడని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోపే గుడివాడ పురపాలక సంఘ కార్యాలయానికి కఠారి సత్యనారాయణ పేరు పెడతామని వేలాదిమంది సోదరుల సమక్షంలో వెనిగండ్ల రాము ప్రకటించారు. 20ఏళ్లుగా నాని గెలుపులో భాగస్వామ్యం అవుతున్న తమ కోసం చేసింది ఏం లేదంటూ సమావేశంలో యాదవ సంఘాల నాయకులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. గుడివాడలో కోటి యాభై లక్షల నిధులతో యాదవ కల్యాణ మండపాన్ని నిర్మిస్తానన్న ఎంపీ బాలశౌరి సందేశాన్ని ఆయన కుమారుడు వల్లభనేని అరుణ్ సమావేశంలో తెలియజేసారు. ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి మాటాడుతూ మంచి వ్యక్తి రాము, అభివృద్ధి ప్రధాత బాలశౌరీ లను నేడు గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో బడుగు వర్గాలు, ముఖ్యంగ యాదవ సోదరులు టిడిపికి మద్దతుగా నిలవాలన్నారు. ముఖ్యంగా గుడివాడ చరిత్రను తిరగ రాయగల సత్తా ఉన్న రాము చేతిలో, అహంకారి నానికి ఓటమి ఖాయమని స్పష్టం చేశారు. పేదల కోసం రెండు లక్షల కోట్లు ఇచ్చాం అని రాష్ట్రమంతా తిరుగుతూ డబ్బాలు కొట్టుకుంటున్నారు. నా మూలంగా మేలు జరిగింది అంటే ఓటు వెయ్యమంటూ సీఎం జగన్ ఆత్మవిశ్వాసంతో చెబుతున్నాడు. ఆయన ఒక్కడి ఆత్మవిశ్వాసం ఈ రాష్ట్రానికి సరిపోదన్నారు. ఆయన అనుకున్నదే కరెక్ట్ అనుకోవడం వల్ల బీసీలు, ఎస్సీలు, యువత, చేతి వృత్తుదారులు ఇలా అనేక వర్గాలు ఎంతో నష్టపోతున్నాయన్నారు. వార్షిక ఏడాది ముగింపులో ప్రభుత్వం వద్ద చిల్లిగవ్వ లేక పెన్షన్ ఇవ్వలేకపోతే.. తమ తప్పుని చంద్రబాబుపై మోపే ప్రయత్నం చేశారు. దేశ, రాష్ట్ర నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న పేదలకు సంక్షేమ పథకాలు అవసరమే కానీ రాష్ట్రంలోని బీసీ ఎస్సీల ఉన్నతికి సహాయం కంటే కూడాను, శాశ్వత పరిష్కారం ముఖ్యం అన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలకు దమ్ముగా సమాధానం చెప్పాల్సింది పోయి, గొంతు నొక్కి రాజకీయం చేస్తున్నారు. ప్రతి ఒక్కరు ఆలోచన చేయండి, చంద్రబాబు సీఎం అయితేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. గుడివాడ పోతుగడ్డ, పౌరుషాల గడ్డ మన ప్రాంతాల అభివృద్ధి కోసం, మన చైతన్యం ఏంటో ఎన్నికల్లో చూపించాలని విజ్ఞప్తి చేశారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ దుర్మార్గుడు రాజకీయ దాహానికి మోసపోని నాయకుడు లేదు, అన్యాయం చెయ్యని వర్గం లేదు.. వీడి కుట్రలకు ఎందరో బిసి, ఎస్సీ నాయకులకు రాజకీయంగా ఎదుగుదల లేకుండా పోయిందన్నారు. వీడి మోసానికి మన సారథి కూడా బలయ్యారు. 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన నానికు మెజార్టీ వస్తే, ఎంపీగా పోటీ చేసిన సారథికి గుడివాడలో మైనస్ వచ్చిందన్నారు. ఈ దుర్మార్గుడి మోసాల చరిత్ర సారథి కు తెలుసునన్నారు. గుడివాడ విముక్తి,అభివృద్ధిలో యా దవ సంఘియులు భాగస్వామ్యం అవుతూ ఎన్డీఏకు మద్దతుగా నిలవాలన్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరీ సహకారం, చంద్రబాబు తోడ్పాటుతో గుడివాడలో యాదవ సంఘం కళ్యాణ మండపాన్ని నిర్మించి తీరుతామన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, గుడివాడ టిడిపి పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ అధ్యక్షులు వాసే మురళీ, నందివాడ మండల దానేటి సన్యాసిరావు, లింగం ప్రసాద్, అధ్యక్షులు సీనియర్ కౌన్సిలర్ నెరుసు చింతయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బచ్చుల బోసు బాబు, లోయ శివాజీ, టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నెరుసు కాశీ, జిల్లా టిడిపి నాయకులు మసి ముక్కు వేణు, బిజెపి నాయకులు దావులూరి సురేంద్రబాబు, అంగడాల సతీష్, నియోజకవర్గ యాదవ సంఘాల పెద్దలు లోయ శివాజీ, గొర్ల శ్రీలక్ష్మి, కాటూరి శివాజీ, అంగడాల వీర్రాజు, అంగడాల శీను, మెరుగుమాల బ్రహ్మయ్య, వీర్ల శివ, జోగా బాలకృష్ణ, లోయ విజయ్, నన్ను పృథ్వితేజ, మెరుగుమాల సతీష్, మెరుగుమాల బసవపున్నయ్య, లోయ వాసు, సింగవరపు రాధాకృష్ణ, గొరిపర్తి సుబ్బారావు, కోలుసు సతీష్, గోరిపత్తి ప్రసాద్, మసిముక్కు గోపాలకృష్ణ, తోట వెంకటేశ్వరరావు, తోట శ్రీనివాసు, తోట నాగరాజు, వీర్ల లోకేష్, చేబోయిన దుర్గాప్రసాద్, పెద్దబోయిన రాజు, మెరుగుమాల లక్ష్మణరావు, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాలకు చెందిన యాదవ సంఘాల పెద్దలు, కృష్ణాజిల్లాలోని పలువురు సంఘ నాయకులు, వేలాదిగా సంఘీయులు పాల్గొన్నారు.

# మైలవరం రైతు బజార్ లో నాసిరకం కవర్లు విక్రయం

- వినియోగదారులకు నాసిరకం కవర్లు అంటగడుతున్న వైనం
- మార్గ మధ్యలోనే కవర్లు చిరిగి రోడ్డుపా లవుతున్న కూరగాయలు
- ఇబ్బంది పడుతున్న వినియోగదారులు
- రైతు బజారు నిర్వాహకులపై సర్వత్ర విమర్శలు
- పట్టించుకోని సంబంధిత శాఖా అధికారులు







**ఎ**న్టీఆర్ జిల్లా, మైలవరం పట్టణంలోని రైతు బజారు లో నాసిరకం కవర్లు విక్రయిస్తున్నారు.కూరగాయలు కొన్న వినియోగదారులు నాణ్యతలేని కవర్లతో ఇబ్బంది పడుతున్నారు. కవర్ కి రూ.5 లు చొప్పున దుకాణాదారులు వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ కవర్లు నాసిరకంగా ఉండటంతో కూరగాయలు ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో మార్గ మధ్యలోనే కవర్లు చిరిగి కూరగాయలు రోడ్డుపాలవుతున్నాయి.దీంతో వినియో గదారులు తీవ్ర అసహనానికి గురవుతు న్నారు.రైతు బజారుకు వచ్చే వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందించ డంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.



**మైలవరం,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** మైలవరం రైతు బజారు లో మొత్తం 38 దుకాణాలు ఉన్నాయి.వీటి లో 21అద్దె దుకాణాలు కాగా మిగిలినవి ఫ్రీ షాపులు(రైతు బజారు కార్డులు కలిగిన షాపులు).ఒక్కొక్క అద్దె షాపు నుంచి రూ.3500 నుంచి రూ.9500 వరకు వసూలు చేస్తున్నారు.సోసైటీ కూరగాయల షాపు లలో పవిత్ర, మణికంఠ, గుడ్ విల్,అమరావతి,భవ్య శ్రీ, కరుణామయ, ద్వారకామయి. అలాగే వికలాంగులకు చెందిన షాపులు జి. పోతురాజు, (కూరగాయల షాపు), కె. రాజేశ్వరి (కూరగాయలు), ఎం. శ్రీనివాసరావు (ఉల్లిపాయలు), వై. నాగేశ్వరరావు (దుంపల షాపు) డ్వాక్రా సంఘాలకు చెందిన షాపులు ఓం సాయి రామ్ (దుంపలు), సాయి దుర్గ(కిరాణా షాపు ), ఝాన్సీ లక్ష్మీ భాయ్ (కిరాణా షాపు ), ఆంజనేయ (కిరాణా షాపు) అలాగే రైతు అద్దె షాపుల వివరాలు బి.సీతారావమ్మ (ఆకు కూరలు), వై.నాంచారమ్మ(ఆకు కూరలు), కె. కృష్ణబాబు(ఆకు కూరలు)వీటితో పాటు విజయ్ కృష్ణ సూపర్ బజారు ఉన్నాయి. ప్రతి షాపు కు 3 సంవత్సరాల కాలపరి మితి. ప్రతి ఏటా రెవిన్యూవల్ చేయాల్సి ఉంటుంది.

# చంద్రబాబు ఎన్ని కుట్రలు పన్నినా మరోసారి వైసీపీ విజయం తథ్యం -ఎమ్మెల్యే కొడాలి నాని

- 23రోజు ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం.. 15, 12, 13, 11వార్డుల్లో గత పర్యటనల్లో మిగిలిన ప్రాంతాల్లో గడప గడపకు ఎమ్మెల్యే నాని ప్రచారం.. వీధి వీధినా ఘన స్వాగతం పలికిన ప్రజానీకం..





**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి ఎన్నికల ప్రచారం 23వరోజుకు చేరుకుంది. పట్టణంలోని 15, 12, 13, 11వార్డుల్లో గత పర్యటనల్లో మిగిలిన ప్రాంతాల్లో ఎమ్మెల్యే కొడాలి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ఓల్డ్ బైపాస్ రోడ్డు బాయ్స్ హాస్టల్ వద్ద వైఎస్ఆర్సీపీ శ్రేణులు.. ప్రజానీకం గజ మాలలతో ఎమ్మెల్యే నానికు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు.. ఆయా వార్డుల ప్రజలతో కలిసి ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి ప్రజల మంచి కోసం సీఎం జగన్ చేసిన కార్యక్రమాలను వివరిస్తూ రాబోయే ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజానీకానికి తెలియజేస్తూ ఎమ్మెల్యే నాని గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అభివాదాలు చేస్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలుకగా,పూల మాలలతో వార్డుల ప్రజలు సత్కరించారు. ప్రచారంలో భాగంగా వార్డులోని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే కొడాలి నాని.... క్రైస్తవ చర్చిల్లో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ వీలుకాని హామీలు ఇస్తూ మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని కొడాలి నాని మండిపడ్డారు. 2014లో ఇచ్చిన ఎన్నికల హామీలు ఒక్కటీ చంద్రబాబు అమలు చేయలేదన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు టీడీపీ వారికి మాత్రమే పథకాలు అందించారని.. కానీ, పేదరికాన్ని మాత్రమే కొలమానంగా తీసుకుని పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ సొంతమన్నారు. సీ.ఎం జగన్ మరోసారి అధికారంలోకి వస్తే మరింత సుపరిపాలన అందిస్తారని కొడాలి నాని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఉపాధ్యక్షుడు ఆలీబేగ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, బీ.సీ. సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషు బాబు, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు డోక్కు రాంబాబు, యువత రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేండా చంద్రాపాల్, మహిళా విభాగ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, 15వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిళ్ళ ఎలీషా, మామిళ్ళ రాజేష్, తాళ్లూరి ప్రశాంత్, పల్లి ఆనంద్, పూర్ణకంటి చక్రవర్తి, మద్దాల సురేఖ, ఎండూరి ఐజక్, బోడిపోగు అమృతరావు, గొంగటి జొషిమ్మ , మామిళ్ళ మరియ బాబు, ప్రసాద్, తానేటి అలేఖ్య, కొదమల సురేష్, కొండ్రు కిట్టు, కొమ్ముల జోసఫ్, వంగేవరపు యెహోను, శేషం నిర్మల, మైనార్టీ నాయకులు భాష. 11వ వార్డు నాయకులు షేక్ బాజీ, మహ్మద్ ఖాసిం (అబు), నల్లమోతు జగదీష్, వెంపటి సైమన్, సయ్యద్ రూహుల్ల, ఎండి ఇబ్రహీం, అబ్దుల్ ఖాసిం, అబ్దుల్ రహీం, షేక్ సయ్యద్, అబ్దుల్ గఫార్, షేక్ షాహిద్, ఆదిల్ బేగ్, అబ్దుల్ బారి, ఎండి యాకుబ్, సాలెహ, పాస్టర్ పండు, నాగరాజు, ఎండి సలీం, షేక్ ముక్తార్, ఎండి జాఫర్, అబ్దుల్ రషీద్, అబ్దుల్ కరీం, మీరా 12వ వార్డు నాయకులు ఎండి రజాక్ భాష, నెల్లూరి శీను, అబ్దుల్ రజాక్, దిల్దార్, కరిముల్లా బేగ్, ఫజల్, సాలెహ, కాజా, షఫి, సాధిక్, మున్నా, ఉస్మాన్, రహీమా, డిబిఎస్ఎల్ ఖాజా, జిలాని, మస్తాన్. 13వ వార్డు నాయకులు కొంగల పింకీ, తంటెపూడి అనిల్ కుమార్, బెజ్జం సువర్ణరాజు, అల్లూరి కరుణాకర రావు, దాసరి చిన్ని, గుంజ రాజు, వరిగంజి రామకృష్ణ, పూర్ణగంటి దేవి, బలగం సునీత, మెండ కిరణ్ కుమార్. పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

# నామినేషన్ల ఘట్టం రెండో రోజున గుడివాడ అసెంబ్లీకు రెండు నామినేషన్ల దాఖలు

- నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వడ్డాది గోవిందరావు..





**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ రెండో రోజుకు చేరుకుంది. శుక్రవారం గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డాది గోవింద రావు నామినేషన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. శ్రీరాంపురంలోనీ ఆయన స్వగృహం నుండి భారీ ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్న గోవిందరావు కాంగ్రెస్ అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను రిటర్నరింగ్ అధికారి ఆర్‌డిఓ పద్మావతికి అందజేశారు. నామినేషన్ కార్యక్రమం లో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. జోడెడ్ల బండి మీద వడ్డాది గోవింద రావు నామినేషన్ కి వెళ్ళడం గుడివాడ ప్రజలను బాగా ఆకర్షించింది. ఎన్నికల సమరంలో గుడివాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం లో వడ్డాది గోవింద రావు కుటుంబ సభ్యులు, గుడివాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శిష్టా దత్తు గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బి.ఎస్.పి. అభ్యర్థి గుడివాడ బోసుబాబు నామినేషన్ :** గుడివాడ నియోజకవర్గ అసెంబ్లీకి బహుజన్ సమాజ్‌పార్టీ అభ్యర్థి గుడివాడ బోసు బాబు శుక్రవారం నామినేషన్లను దాఖలు చేసారు. స్థానిక ఆర్.డి.ఓ. కార్యాలయంలో ఎన్నికల అధికారి పద్మావతికి నామినేషన్ పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి దేవరపల్లి దేవమణి మరియు స్థానిక నాయకులు మరియబాబు, దారం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అభ్యర్థుల నామినేన్ల జాతర చూస్తుంటే.. ప్రజల తీర్పు స్పష్టం తెలుస్తుంది : వెనిగండ్ల రాము



**గుడివాడ,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** ఎక్కడికక్కడ జరుగుతున్న టిడిపి అభ్యర్థుల నామినేషన్ల జాతర చూస్తుంటే, ప్రజల తీర్పు స్పష్టంగా తెలుస్తుందని గుడివాడ అసెంబ్లీ కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం అట్టహాసంగా జరిగిన విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని చిన్ని నామినేషన్ సందర్భంగా జరిగిన ర్యాలీ కార్యక్రమంలో గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము మరియు గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలో చిన్నిను- అలిగనం చేసుకుంటూ రాము అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ సంబరంలా జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రభంజనంలా కేశినేని చిన్ని నామినేషన్ వేడుకలు జరిగాయన్నారు. ఎన్డీఏ కూటమి శ్రేణుల ఉత్సాహం, ప్రజల ఆదరణ చూస్తుంటే విజయవాడ పార్లమెంట్ స్థానం టిడిపి దేనని తేటతెల్లమవుతుందన్నారు. ఈనెల 22వ తేదీ గుడివాడలో విజయోత్సవ వేడుకల మాదిరి, నా నామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గంలోని టిడిపి మరియు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్న ఎన్టీఆర్ అభిమానులు మరియు గుడివాడ నియోజకవర్గ ప్రజానీకం పాల్గొనాలని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నానన్నారు.

# అభివృద్ధి చేసే వారిని ఆశీర్వదించండి - బోడో ప్రసాద్



**కంకిపాడు,ఏప్రిల్ 19 (వార్తాప్రభ) :** మండలంలోని దావులూరు గ్రామంలో శుక్రవారం టిడిపి, జనసేన, బిజెపి బలపరిచిన పెనమలూరు నియోజకవర్గం అభ్యర్థి బోడో ప్రసాద్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో ప్రతి వీధిలోకి వెళ్లి సైకిల్ గుర్తుకి ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ ఒకసారి అవకాశం అంటూ వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసారు అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేసే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఆశ్రవధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోడే మనోజ్, కోటేశ్వరరావు, రంగారావు, రవీంద్ర, గోపీచంద్, వెంకటేశ్వరరావు, రమేష్, విజయ్ ,శ్రీనివాస్ రావు, జనసేన నాయకులు ముప్పా రాజా, కూటమి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188